## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:138 | శనివారం డిసెంబర్ 13 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## చైనా వృత్తి నిపుణులకు గేట్లు బార్లా..

## వీసా నిబంధనల్లో భారత్ సడలింపులు..!



- చైనా వృత్తి నిపుణులకు వీసా నిబంధనల్లో భారత్ సడలింపులు చేసింది.
- భారత ప్రభుత్వం చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది.
- ఈ మార్పులు ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం కావడానికి కీలకమని భావిస్తున్నారు.
- ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.
- వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించారు.

చైనా వృత్తి నిపుణులకు సాధ్యమైనంత వేగంగా బిజినెస్ వీసాలు ఇచ్చేలా భారత ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇది కీలక అడుగు కానుంది. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ 'రాయిటర్స్' వార్తా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ సడలింపుల వల్ల వీసా జాప్యాలు ఉండవని, దాంతో వ్యాపారాలకు నిపుణుల కొరత లేకుండా చూసుకోవచ్చని వెల్లడించింది. వీసా ఆమోద సమయాన్ని నాలుగు వారాల్లోపునకు కుదించడంతో పాటు కొన్ని పరిశీలన స్థాయుల్ని తొలగించారని అధికారులు వెల్లడించారు.
రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామనే నెపంతో అమెరికా భారత్‌పై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలోనే ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు.

పేజి 2లో

## నిరాహార దీక్ష

### చేపట్టనున్న అన్నాహజారే



2లో

## అందరినీ చంద్రుడిపైకి తరలించాలా..?

### సుప్రీంకోర్టు అసహనం



భూకంపాలపై దాఖలైన పిటిషన్‌పై ఉద్దేశించి సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. భారత్‌లో 75 శాతం మంది భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో నివసిస్తున్నారని, ఈ ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు కలిగే నష్టాన్ని తగ్గించే దిశగా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

పేజి 2లో

# విజన్‌తో ముందుకెళ్తున్నాం..

# అద్భుతాలు సాధిస్తున్నాం







- అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి
- గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం
- కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు.

పేజి 2లో

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్



ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టిక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు.

పేజి 2లో



## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

- ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత
- శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ

అమరావతి,డిసెంబర్12:ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు.శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు.

పేజి 2లో

## మెస్సీ- సీఎం మ్యాచ్..

### టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలి: సీపీ

- 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.



మిగతాది 2లో

## కొత్త అక్రిడేషన్లు ఇప్పట్లో లేనట్లే...




## పార్టీ నుంచి వెళ్లగొట్టారు..

### ఇంకా కళ్లు చల్లబడలేదా?: కవిత



హైదరాబాద్: కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ..

పేజి 2లో

## వెలిగొండ ప్రాజెక్టులో జగన్ మోసం

### తెలియాలనే రైతులతో కలిసి సమీక్ష: నిమ్మల

పెద్దదోర్నాల: ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ లైనింగ్ పనులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు.



# తూర్పు తిరుమలేశుని తృతీయ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**ఈనెల 14 నుంచి 23 వరకు దివ్య మహోత్సవాలు తొమ్మిదిరోజులు,తొమ్మిది వాహనాలపై తొమ్మిది అవతారాల్లో శ్రీవారి దర్శనం**







**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:12**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో తూర్పు తిరుమలగా ప్రఖ్యాతి చెందిన ఈ పవిత్రక్షేత్రం మరోసారి భక్తి, శ్రద్ధ, వైభవాల తారకమై నిలవబోతోంది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి తృతీయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 14వ తేదీ ఆదివారం నుండి 23వ తేదీ మంగళవారం వరకు భగవద్దివ్యానుభూతులతో సాగబోతున్నాయి.ఆదివారం నాడు నిర్వహించే అంకురార్పణ సేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. తొమ్మిది రోజుల 9 రకాల వాహనాలపై 9 దివ్య అవతారాల్లో ఆలయ మాడవీధుల్లో శ్రీవారు భక్తులకు దర్శనమీయనున్నారు.ప్రతి రోజు వాహనసేవ ప్రత్యేకత భక్తులను ఆధ్యాత్మికోల్లాసంతో నింపనుంది.ఉత్సవాల పదవరోజు మంగళవారం ఉదయం ముత్తైదువులచే నది జల సంగ్రహం,చక్రస్థానం,గోదా కళ్యాణం అనంతరం గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత శోభాయమానంగా జరగనుంది.శ్రీవారు రథంపై విహరించే ఈ క్షణాన్ని దర్శించడం భక్తులకు అదృష్టసిద్ధి.ప్రతి రోజూ తెల్లవారుజామున సుప్రభాత సేవతో ఆలయం మేల్కొంటుంది.అనంతరం విశేష పూజలు,వేదపండితుల ఘన పారాయణాలు, హోమాలు,భక్తి వాతావరణాన్ని మరింత ప్రాకాశింపజేస్తాయి.చివరి రోజు పూర్ణాహుతి,తెప్పోత్సవసేవ కార్యక్రమం ఆధ్యాత్మికతను పరిపూర్ణం చేయనుంది.భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అల్పాహారం,అన్నప్రసాదం అందుబాటులో ఉంటాయి. దూరదూరాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. గత రెండు సంవత్సరాలు భక్తుల అధికాదరణతో బ్రహ్మోత్సవాలు అద్భుతంగా జరిగాయని, ఈసారి భక్తుల రాక మరింతగా పెరగనున్నట్లు అంచనా వేసామని ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి తెలిపారు.భక్తులకు సుగమదర్శనం,పర్యాటకులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు.భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం, తీర్థప్రసాదాలు,కటాక్షం పొందాలని ఆలయ కమిటీ వినతిపూర్వకంగా కోరింది.

# లైంగిక వేధింపుల ఆరోపణలు.. జేఎన్టీయూ ప్రొఫెసర్ అరెస్టు




హైదరాబాద్: కూకట్‌పల్లి జేఎన్టీయూలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఓ ప్రొఫెసర్‌ను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరిదీ ఒకే సామాజిక వర్గమని నమ్మబలికి, ఆ తర్వాత ఉద్యోగం తీసేయిస్తానని బెదిరించి వేధింపులకు పాల్పడ్డాడని బాధిత గెస్ట్ లెక్చరర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కారులో తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో బాధితురాలి దాంపత్య జీవితం కూడా దెబ్బతిందని పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13న రాత్రి 7గంటలకు ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2500 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ మ్యాచ్‌కు టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలని సూచించారు. 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

13వ తేదీ సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో, తర్వాత ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో పాల్గొంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఖరారయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేయనున్నారు.

# పార్టీ నుంచి వెళ్లగొట్టారు..

## ఇంకా కళ్లు చల్లబడలేదా?: కవిత

మొదటి పేజీ తరువాయి
జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.

**క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తా**

"కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది? సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు.

**దేవుడి దయతో సీఎం అవుతా..**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను" అని కవిత వ్యాఖ్యానించారు.

# కొత్త అక్రిడేషన్లు ఇప్పట్లో లేనట్లే...

మొదటి పేజీ తరువాయి

## జర్నలిస్టుల అక్రిడేషన్లకు చుక్కెదురు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ ప్రక్రియ మరోసారి సందిగ్ధతలో పడింది. సమాచార శాఖ ఇప్పటికే తన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసినప్పటికీ, హైకోర్టు లేబర్ కమిషనర్‌కు వారం రోజులలోపు కౌంటర్ సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ ప్రక్రియ ముందుకు సాగడంపై అనుమానాలు తలెత్తాయి.ఇటీవల రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ సంఘాలు కొత్త అక్రిడేషన్ కమిటీలు నేడు లేదా రేపు వెలువడతాయని ఆశాభావం వ్యక్తం చేశాయి. అయితే హైకోర్టు తాజా ఆదేశాలతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉండగా, అక్రిడేషన్ అంశంపై హైకోర్టులో మరో రెండు కొత్త పిటిషన్లు దాఖలు కావడం గమనార్హం. ఈ పిటిషన్లు ప్రక్రియలోని కొన్ని అంశాలను సవాల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హైకోర్టు న్యాయమూర్తులు ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు. "ఇది రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల సమస్య కావడంతో అన్ని వైపుల నుంచి పరిశీలించాల్సిన అవసరం ఉంది" అని కోర్టు పేర్కొంది. దీంతో మొత్తం అక్రిడేషన్ ప్రక్రియ ముందుకు వెళ్తుందా లేదా మరింత ఆలస్యమవుతుందా అన్న అనుమానాలు మరింత బలపడ్డాయి. జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "అక్రిడేషన్ కార్డులు లేకుండా మా వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహించడం కష్టమవుతోంది. ప్రభుత్వం, కోర్టు ఈ విషయాన్ని త్వరగా పరిష్కరించాలి" అని ఒక సంఘం నాయకుడు అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై మరిన్ని వివరాలు రాబోయే రోజుల్లో వెలువడే అవకాశం ఉంది.

# చైనా వృత్తి నిపుణులకు గేట్లు బార్లా..

మొదటి పేజీ తరువాయి
ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని ఆ సందర్భంగా ఇద్దరు నేతలు పిలుపునిచ్చారు. సరిహద్దు వివాదాలు పక్కనపెట్టి అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా అడుగు పడింది. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత చైనీయులకు ఇచ్చే వీసాలపై కఠిన ఆంక్షలు విధించింది. బిజినెస్ వీసాల పరిశీలనను తీవ్రతరం చేసింది. వీసాలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అయ్యాయని సదరు అధికారులు పేర్కొన్నారు.

# నిరాహార దీక్ష చేపట్టనున్న అన్నాహజారే

మొదటి పేజీ తరువాయి
పుణె: మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరు కు నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని (%చీశీఅ ×ఎజూశ్రీవఎవఱ్‌ఱశీఅ వాట వాశీఖిఎబఖ్ఱ ాాష్‌%) అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.

# అందరినీ చంద్రుడిపైకి తరలించాలా..?

మొదటి పేజీ తరువాయి
జపాన్‌లో ఇటీవల సంభవించిన భూకంపం గురించి ప్రస్తావించారు.
అత్యున్నత న్యాయస్థానం ఈ అభ్యర్థనను తిరస్కరిస్తూ.."అయితే ప్రతి ఒక్కరినీ చంద్రుడి మీదకు తరలించాలా..? మన దేశ పరిస్థితులను జపాన్‌తో పోల్చాలంటే మనం ఇక్కడకు అగ్నిపర్వతాలను తీసుకురావాలి. తర్వాత పోల్చాలి. నష్టాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోమని అధికారులను ప్రభుత్వం ఆదేశిస్తుంది. అది కోర్టు పనికాదు" అని పిటిషన్‌ను తోసిపుచ్చింది

# విజన్‌తో ముందుకెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు
అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

# డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృది

మొదటి పేజీ తరువాయి
ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు.

# ఎల్కతుర్తి మండలంలో ఉత్కంఠ భరితంగా సర్పంచ్ ఎన్నికలు

- **అభ్యర్థుల మధ్యల నువ్వా నేనా అన్నట్టు సాగిన ఓట్ల లెక్కింపు**






ఎల్కతుర్తి, డిసెంబర్12 (జనసముద్రం)
ఎల్కతుర్తి మండలంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. అభ్యర్థులు నువ్వా%-%నేనా అన్నట్టుగా ప్రతి. ఓటు కోసం పోటీపడడంతో గ్రామాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించారు. సాయంత్రం వరకు జరిగిన ప్రశాంతమైన పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక ఫలితాలు ఒక్కొక్కటి వెలువడ్డాయి.మండలంలోని పలు గ్రామాల్లో గట్టి పోటీ నెలకొనగా, కొంతమంది అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో గెలుపొందడం ప్రత్యేకతగా నిలిచింది. వివిధ గ్రామాల్లో వచ్చిన ఫలితాలు ఇలా ఉన్నాయి. గుంటూరుపల్లిలో సూదిరెడ్డి శ్రీ రాంచౌదరి కాంగ్రెస్ తరఫున గెలుపొందగా, శాంతినగర్‌లో బాసాని వేళాంగిణి మేరి బీఆర్ఎస్ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆరెపల్లిలో స్వతంత్ర అభ్యర్థి పోతరబోయిన స్రవంతి విజయం సాధించారు. రామకృష్ణాపూర్‌లో బొంత రమేశ్, పెంచికల్పేటలో ముప్పు శైలజ, వీరనారాయణపూర్‌లో పుల్లూరి శ్రీధర్ రావు, జీల్గులలో గణబోయిన సృజన, బావుపేటలో బతిని రవీందర్ గౌడ్, దండేపల్లిలో గొలిపెల్లి సంపత్, వల్భాపూర్‌లో పొనగంటి శ్వేత, కేశవాపూర్‌లో మెతుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, తిమ్మాపూర్‌లో ముప్పు మానస కాంగ్రెస్ తరఫున గెలు పొందారు.ఇందిరానగర్‌లో అంబాల రాజుకుమార్, జగన్నాథపూర్‌లో పంజాల యాదగిరి, కోతులనడుమలో మాట్ల లింగయ్య, చింతలపల్లిలో బొంకూరి రజిత, సూరారంలో బాషబోయిన నీల, ఎల్కతుర్తిలో మునిగడప లావణ్య, దామెరలో మంకని పద్మ బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. గోపాల్పూర్‌లో కర్రె లక్ష్మి సీపీఐ తరఫున విజయం దక్కించుకున్నారు. మొత్తం జిల్లావ్యాప్తంగా జరిగిన ఈ తొలి విడత పోలింగ్‌లో కాంగ్రెస్ 10 స్థానాలు, బీఆర్ఎస్ 8 స్థానాలు, సీపీఐ 1 స్థానం, స్వతంత్ర అభ్యర్థి 1 స్థానం గెలుచుకోవడంతో ఎన్నికల పోటీ ఉత్కంఠగా సాగినట్లు ఫలితాలు స్పష్టంచేశాయి. గ్రామాల్లో ఒక రోజు పొడవున సాగిన రాజకీయ వేడి చివరికి ఫలితాల రూపంలో శాంతించగా, గెలుపొందిన అభ్యర్థులలో సంతోషం వెల్లివిరిసింది.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు**

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



ఆమనగల్లు మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంగ్లీ రాములు కు మద్దతుగా శంకర్ కొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గుర్రం కేశవులు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం శంకర్ కొండ తండాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మంగ్లీ రాములు మద్దతుగా తండావాసులతో కలిసి గుర్రం కేశవులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు, నూతన రేషన్ కార్డులు, వంటి పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నట్లు కేశవులు తెలిపారు. రెండవ విడత జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కేశవులు కోరారు.ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వసుప్పుల మానయ్య, మాజీ సర్పంచ్ పత్య, జైపాల్ నాయక్, పత్య నాయక్, పరశురాం, హుమ్లా, ఖాదర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# జీలుగుల గ్రామంలో భూ వివాదం - విలేకరి సతీష్ చారికి బెదిరింపులు

- **నిన్ను ఏం చేయాలో చేస్తా అంటూ దుర్భాషలు, బెదిరిస్తున్న లక్ష్మణరావు**





ఎల్కతుర్తి, డిసెంబర్ 12(జనసముద్రం)
ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామంలో భూ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రజాజ్యోతి సంస్థలో విలేకరిగా సేవలందిస్తున్న శ్రీరామోజు సతీష్ చారికి గ్రామంలో ఉన్న 157 గజాల ఇంటి స్థలంలో అక్రమ నిర్మాణాల సమస్య ఎదురైంది. అతని స్థలానికి ఆనుకొని గ్రామానికి చెందిన తంగేడ లక్ష్మణరావు అనబడే వ్యక్తి అనుమతి లేకుండా టాయిలెట్ సెప్టిక్ ట్యాంక్ గుంత తవ్వించినట్లు తెలుస్తోంది.ఈ అక్రమ చర్యపై సతీష్ చారి ప్రశ్నించగా, లక్ష్మణరావు దురుసుగా స్పందించి, నువ్వు ఎవరిని అడిగి ఈ స్థలం కొన్నావు, నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో..నిన్ను ఏం చేయాలో చేస్తా అంటూ దుర్భాషలు, బెదిరింపులకు పాల్పడ్డాడని సతీష్ చారి తెలిపారు. భూమికి సంబంధించిన విషయంలో శాంతియుతంగా మాట్లాడాలన్న ప్రయత్నానికి కూడా లక్ష్మణరావు స్పందన తీవ్రంగా ఉండడం గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది.
మరోవైపు, ఈ వ్యవహారాన్ని సతీష్ చారి గ్రామ పెద్దలతో పాటు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంఘటనపై అధికారులు తక్షణమే విచారణ జరిపి, గ్రామ శానిటేషన్ ప్రమాణాలను ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా ఇంకుడు గుంత తవ్విన విషయంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సతీష్ చారి కోరారు.గ్రామ ప్రజలలో కూడా ఈ సంఘటనపై ఆందోళన వ్యక్తమవుతోంది. నివాస ప్రాంతంలో అనుమతి లేకుండా టాయిలెట్ సెప్టిక్ ట్యాంక్ గుంతలు తవ్వడం ఆరోగ్యపరమైన ప్రమాదాలకు దారితీస్తుందని, అలాగే పొరుగు భూయజమానుల హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని స్థానికులు అభి ప్రాయపడుతున్నారు.
గ్రామ పంచాయతీ అధికారులు ఈ ఘటనపై విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. ఈ వివాదం ఎలా పరిష్కారమవుతుందన్నది గ్రామస్థులలో ఆసక్తికరంగా మారింది.

# జల్సా వాల్ పోస్టర్ విడుదల

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



వనపర్తి జిల్లా కొత్తకోట ఏ టు జెడ్ రాయల్ ఫంక్షన్ హాల్లో ఆబిద్ ఉసైని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగే కాజా గరీబ్ నవాజ్ కాన్ఫరెన్స్ జల్సా కార్యక్రమం వాల్ పోస్టర్ ను శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహమ్మదీయ మజీద్ లో కమిటీ అధ్యక్షుడు ఖాదర్ ఖాద్రి సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21వ జరిగే జల్సా కార్యక్రమాన్ని పట్టణ మరియు మండల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా హుజూర్ ఖాజిం పాషా నూతన మసీద్ భూమి పూజ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాబా షెఫద్దీన్ ఖాదిరి, చాంద్ పాషా, అబ్దుల్ ఖాదర్, మహబూబ్ అలీ, మోహీన్, సిరాజ్ జహీర్, జహంగీర్ పాషా, బాబా, కరీం, రఫీ, షాకీర్, జునైద్, ఖలీం, తదితరులు ఉన్నారు.

## నర్వ గ్రామంలో గోదారి లావణ్య-విజయ్ ఇంటింటి ప్రచారం,,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 12:



జైపూర్ మండలంలోని నర్వ గ్రామపంచాయతీలో శుక్రవారం రోజున నర్వ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోదారి లావణ్య-విజయ్ నర్వ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఈనెల 17న జరిగే ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను అభ్యర్థించారు, సర్పంచ్ అభ్యర్థి గోదారి లావణ్య-విజయ్ మాట్లాడుతూ నర్వ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి, నర్వ గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలోని కొందరు కార్యకర్తలు కోవర్ట్ రాజకీయాలు మానుకోవాలి,

- **ముదిగుంట కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థి బత్తుల సుజాత శ్రీనివాస్ యాదవ్ కు మద్దతు ఇవ్వాలి,**
- **ముదిగుంట కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఇంచార్జి పైడి మల్ల నర్సింగ్,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 12:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామం లో బత్తుల సుజాత శ్రీనివాస్ యాదవ్ సర్పంచ్ గా పోటీ చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర గనుల ,కార్మిక మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ముదిగుంట గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరఫున ఇన్ చార్జ్ పైడిమల్ల నర్సింగును నియమించారు. ఈ సందర్భంగా పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ ముదిగుంట గ్రామంలో 100కు 99 శాతం ముదిగుంట ప్రజలు బత్తుల సుజాత శ్రీనివాస్ యాదవ్, ని సర్పంచ్ గా కోరుతున్నారని కొందరు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు రాజకీయాలు చేస్తున్నారని అటువంటి రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల సుజాత శ్రీనివాస్ యాదవ్ కు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. బత్తుల శ్రీనివాస్ ముదిగుంట గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ద్వారా కృషి చేశారని తెలియజేశారు. బత్తుల శ్రీనివాస్ యాదవ్, మాట్లాడుతూ తాము గతంలో ముదిగుంట గ్రామ సర్పంచ్ ఎన్నికైన సందర్భంగా కానుకూరు భూముల సమస్య గురించి పోరాటం జరిగిందనీ, గతంలో ఎంపీగా ఉన్న గడ్డం వివేక్ వెంకటస్వామి , మంత్రిగా వినోద్ ఉండగా నాడు ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి, కానుకూరు భూముల సమస్యకు ప్రజలకు తమ వంతు మద్దతును ప్రకటించారని తెలియజేశారు. గతంలో తాము సర్పంచిగా పనిచేసినప్పుడు గ్రామ అభివృద్ధికి బోర్లు వేయించడం డ్రైనేజీ నిర్మాణం రోడ్లు వేయించడం సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూసామని తెలియజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బత్తుల సుజాత, మాట్లాడుతూ 2006లో తన భర్త శ్రీనివాస్ యాదవ్ ను సర్పంచ్ గా ముదిగుంట గ్రామస్తులు ఎన్నుకున్నందుకు గ్రామాన్ని అభివృద్ధి చేశారని, మరొకసారి తాను సర్పంచ్ అభ్యర్థిగా నిల్చుంటున్నానని తమను తప్పకుండా ఓటు వేసి గెలిపిస్తారని ప్రజలను కోరారు.

# ఆశతో కాదు ఆశయంతో ముందుకొస్తున్న బ్యాట్ గుర్తు గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్....

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి సర్పంచిగా గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్**

**నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా....**

**గ్రామ ప్రజలకు సేవ చేయడమే అభివృద్ధి నా లక్ష్యం.**





భువనగిరి మండలంలోని బోల్లపల్లిగ్రామంలో సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ భారీ మెజార్టీ గెలిపించాలని మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్ నేతృత్వంలో ఎన్నికల ప్రచారంలో యువకులు పెద్ద ఎత్తు న బైక్ ర్యాలీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి హెూదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ బోల్లపల్లి గ్రామంలో ఆదర్శ గ్రామాంగా తీర్చిదిద్దుతా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా గ్రామకు సేవ చేయడమే నా లక్ష్యం నా ధ్యేయం మొత్తం ప్రజల మనసులో మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఒక్కసారి బిఆర్ఎస్ బలపరిచిన స్వసంత్ర అభ్యర్థి అభ్యర్థి గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ బ్యాట్ సీరియల్ నెంబర్ 3 గుర్తుపై ఓటేసి గెలిపించండి నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్ మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి,

# ఘనంగా భగవాన్ సత్య సాయి బాబా రథయాత్ర

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్



భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి పురస్కరించుకొని కేంద్ర సత్యసాయి సేవాసమితి నిర్వహిస్తున్న ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఊరేగింపు శుక్రవారం ఆమనగల్ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. రథయాత్ర ఊరేగింపులో సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్ర ఊరేగింపు కార్యక్రమానికి సత్యసాయి సేవ సమితి రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ యాదగిరిరావు, సరూర్ నగర్ సేవా సమితి కన్వీనర్ హరి తో పాటు ప్రముఖ సత్యసాయి భక్తుడు గుబ్బ ఈశ్వరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి మందిరంలో ఉదయం ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం ఆమనగల్లు కు విచ్చేసిన ప్రేమ ప్రవాహిని వాహనాన్ని శోభాయమనంగా పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు ఊరేగింపు ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు ముఖ్య వీధుల గుండా ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో చిన్నారులు పలువురు దేవుళ్ళ వేషధారణలు పాల్గొని చూపరులను ఆకట్టుకున్నారు. అలాగే భజన కీర్తనలు, సత్యసాయి సంకీర్తనలు, కళాకారుల కోలాటాల విన్యాసాల ఊరేగింపు తో వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ప్రేమ ప్రవాహిని రథయాత్ర పై భక్తులు పుష్పాలను చల్లుతూ తమ భక్తిని చాటుకున్నారు. ఊరేగింపు సందర్భంగా సత్య సాయి నామస్మరణ పురవీధులన్నీ మారు మ్రోగాయి. సత్య సాయి బాబా శతజయంతి పురస్కరించుకొని భక్తుడు ఆలేటి నారాయణ సాగర్ పేదలకు రగ్గులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మందిరం వద్ద భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్, సేవాసమితి సీనియర్ ప్రతినిధులు దొంతు పుల్లయ్య, దొంతు విశ్వనాథం, కృష్ణారెడ్డి, గోల్డ్ రాము, ఆమనగంటి సంజీవ్ కుమార్, బ్రహ్మం, గందె శేఖర్ , శంకర్, అలాజిగౌడ్, పోలిశెట్టి శ్రీను, ప్రభాకర్, వేణు, గుర్రం కేశవులు, పాపిశెట్టి రాము, గుర్రం సురేష్, మహిళ సేవ సమితి సభ్యులు కన్వీనర్ దొంతు సంధ్య, దొంతు విజయలక్ష్మి, సృజన, అలివేలు, అశ్విని తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భుక్య సునీత రమేష్ నాయక్

## ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం పోత్నక్





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండ నమత్ పల్లి బోల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముఖ్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మీట్ తండా, పాత రెడ్డి నాయక్ తండ, మిషన్ తండా లలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గిరిజనులు ఎస్సీలు ఆదివాసులను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలో పేదవాళ్లకు ఇండ్ల నిర్మాణం చేయించడం, ప్రభుత్వపరంగా అనేక రుణాలు ఇప్పించి పేదవాళ్ళను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు ఇందిరమ్మ చేసిన కృషిని ఈనాటి వారు కూడా గిరిజనులు మరోవద్దని అదే బాటలో శ్రీ రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయటం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయడం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ ఇవ్వడం నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఐదు లక్షల రూపాయలతో ఎన్నో నిర్మాణం చేయించడం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలతో పేదవాడికి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించడం 500 వంటింటి గ్యాస్ సిలిండర్ ఇవ్వడం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రెడ్డి నాయక్ తండ గ్రామంలో నూతనంగా 23 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం,హెచ్ఎండి ఫండ్ ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మురికి కాల్వలు నిర్మించడం, ముఖ్యంగా రెడ్డి నాయక్ తండ అనాజిపురం గ్రామ మధ్యలో రావి పహాడ్ వద్ద 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించడం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూఖ్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.

# ఉత్తమ గ్రామ పంచాయతీగా నర్వ ను అభివృద్ధి చేస్తా,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 12:**



జైపూర్ మండలంలోని నర్వ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆగిడి స్రవంతి-లింగయ్య (శివ) శుక్రవారం రోజున ఇంటింటా తిరుగుతూ ఈ నెల 17వ తేదీన జరిగే ఎన్నికలలో (ఉంగరం) గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు, సర్పంచ్ అభ్యర్థి ఆగిడి లావణ్య-లింగయ్య (శివ) మాట్లాడుతూ నర్వ గ్రామపంచాయతీని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచుతామని, విద్య, వైద్యం, స్థానిక యువతకు ఉపాధి కల్పించడానికి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రజలకు అందజేయడానికి కృషి చేస్తామని, ప్రజలు ఓటు వేసి గెలిపించగలరని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గోపాల్పూర్ ఉత్కంఠభరిత సర్పంచ్ ఎన్నికలు

### కర్రె లక్ష్మి సీపీఐ తరపున ఘన విజయం

**ఎల్కతుర్తి, డిసెంబర్ 12(జనసముద్రం)**



ఎల్కతుర్తి మండలంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. అభ్యర్థులు నువ్వా%-%నేనా అన్నట్టుగా ప్రతి ఓటును తమవైపు దించుకునేందుకు శక్తివంచనలేకుండా ప్రచారం చేయడంతో గ్రామాలు ఎన్నికల పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఉదయం ప్రారంభమైన పోలింగ్‌లో ఓటర్లు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించారు. శాంతియుతంగా సాగిన ఓటింగ్ అనంతరం సాయంత్రం లెక్కింపు పూర్తయ్యాక ఫలితాలు వరుసగా వెలువడ్డాయి. మండలంలోని పలు గ్రామాల్లో గట్టి పోటీ నెలకొనగా, కొంతమంది అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో గెలిచిన సందర్భాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటిలో గోపాల్పూర్ గ్రామ సర్పంచ్ స్థానం కీలకంగా మారింది. ఇక్కడ జరిగిన హోరాహోరీ పోటీలో సీపీఐ అభ్యర్థి కర్రె లక్ష్మి విజయం సాధించారు. రోజంతా గ్రామాల్లో నెలకొన్న రాజకీయ వేడి ఎట్టకేలకు ఫలితాల రూపంలో శాంతించింది. గెలుపొందిన అభ్యర్థుల వర్గాల్లో సంతోషం వెల్లివిరిసింది.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం.

- రావి సురేష్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా బ్యాడ్ గుర్తుకు ఓటేసి గెలిపించండి....
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా... రావి సురేష్ రెడ్డి..
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ నేతృత్వంలో నాగిరెడ్డిపల్లి లోని విస్తృతంగా ఇంటింటికి ప్రచారం..

ఓటర్లకు విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో మన అభ్యర్థి గెలిపిస్తే ఎమ్మెల్యే తన వంతు గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు ఈ సందర్భంగావ వారు ఓటర్లను కోరారు. నాగిరెడ్డిపల్లి లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా నాగిరెడ్డిపల్లి చౌరస్తాలో వారు మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామంకు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధిగా అభివృద్ధి పదంలో ముందు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా 6 గ్యారంటీలు పథకాలు ఉచిత రేషన్ సన్నబియ్యం. 200 యూనిట్లఉచిత కరెంటు 500 కు గ్యాస్ సిలిండర్, కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించిందన్నారు. రైతు బీమా అందించింది ప్రతి అక్కచెల్లెళ్లకు ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుందని డ్రైనేజీలు సిసి రోడ్లు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ ంలో అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. సర్పంచ్ అభ్యర్థిని రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఎమ్మెల్యే గెలిచినట్టు నుండి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని అన్నారు రావి రావి సురేష్ రెడ్డి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ సుక్క స్వామి , జి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు కరుణాకర్ బుక్క సురేందర్ రెడ్డి, కాసాని వెంకటేష్, అశోక్ సుఖ వరలక్ష్మి ఇందిర పద్మ నాయకులు వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి,,

### రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మద్దతుతో భీమారం





### గ్రామాన్ని అభివృద్ధి చేస్తా,,

డిసెంబర్ 12: భీమారం గ్రామాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మద్దతుతో అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భీమారం సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి అన్నారు, శుక్రవారం రోజున భీమారం గ్రామంలోని బీసీ హాస్టల్, పెరికగూడెం ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రజలు బ్యాట్ గుర్తు సీరియల్ నెంబర్ (3) పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని, తద్వారా ప్రభుత్వం గ్రామానికి అధిక నిధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

- పత్రికా ప్రకటన మంచిర్యాల జిల్లా
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 12, 2025: మంచిర్యాల**
జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో మంచిర్యాల జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డా? సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ నెల 21వ తేదీ నుండి మంచిర్యాల జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సం?ల పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి పాల్గొన్నారు.

# బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు: ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ హెచ్చరిక



ఇంటర్నెట్ డెస్క్: ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ట్రాన్స్‌జెండర్లను సీపీ సజ్జనార్ హెచ్చరించారు. హైదరాబాద్ అమీర్‌పేట్‌లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) ఆడిటోరియంలో 250 మంది ట్రాన్స్‌జెండర్లతో పోలీసులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐడీ, మహిళా భద్రతా విభాగ అదనపు డీజీ చారు సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ల సమస్యలను సీపీ సజ్జనార్ అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరుతో తరచూ శాంతిభద్రతల సమస్యలకు, ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ మధ్య ట్రాన్స్‌జెండర్లపై ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. శుభకార్యాల పేరుతో ఇళ్లపై పడి యజమానులను వేధించడం సరికాదు. ఇలాంటి బలవంతపు వసూళ్లను సహించం. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఎంతటి వారినైనా కటకటాల వెనక్కి పంపిస్తాం. మీపై నమోదయ్యే కేసులు భవిష్యత్తును నాశనం చేస్తాయి. అమాయక ప్రజలను ఇబ్బంది పెడితే శిక్షలు తప్పవు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. త్వరలోనే ఓ సమగ్రమైన పాలసీని ప్రభుత్వం తీసుకురానుంది. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ట్రాన్స్‌జెండర్లకు అండగా ఉంటుంది" అని సజ్జనార్ వెల్లడించారు.

"ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికే మహిళా భద్రత విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఎలాంటి సమస్యలు ఉన్నా, ఎవరైనా వేధించినా నిరభ్యంతరంగా ఆశ్రయించొచ్చు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం సిద్ధంగా ఉంది. చట్టవ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ సమాజంలో హుందాగా జీవించాలి" అని చారు సిన్హా తెలిపారు.

**కార్పొరేట్ రంగంలో ఉద్యోగవకాశాలు: రాజేందర్**

"తెలంగాణలో దాదాపు 50 వేల మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు పొందాలంటే ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ గుర్తింపు కార్డులను తీసుకోవాలి.

# బ్యాట్ గుర్తుకు మద్దతు పెరుగుతోంది

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, డిసెంబర్ 12:**



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బి.సి. మర్రిగూడెం గ్రామపంచాయతీ రాజకీయ వేడి పుంజుకుంది. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోరం సరోజన శుక్రవారం గ్రామంలో భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచే పార్టీ నాయకులు, అనుచరులు, మహిళా సంఘాలు, యువతతో కలిసి సరోజన ఇంటింటికీ తిరిగి గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాను. తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, వీధిలైట్లు వంటి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. ప్రచారంలో ఆమెకు స్థానిక మహిళలు, వృద్ధులు, రైతులు విశేష స్పందన చూపించారు. అనేక కుటుంబాలు ఇంటి వద్దకే వచ్చిన సరోజనను ఆప్యాయంగా ఆహ్వానించి తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు. బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ సరోజన గెలిస్తే గ్రామంలో అభివృద్ధి పనులు వేగం పడతాయి. గతంలో నిలిచిపోయిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రోజంతా సాగిన ప్రచార కార్యక్రమం గ్రామంలో ఎన్నికల వేడిని మరింతగా రగిలించింది. సరోజనకు పెరుగుతున్న మద్దతు నేపథ్యంలో బి.సి. మర్రిగూడెంలో పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

# భద్రాచలం నియోజకవర్గం- భద్రాచలం, దుమ్ముగూడెం మరియు చర్ల మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పూర్వజిల్లాపార్టీఅధ్యక్షు లు, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య

- **భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జలగం వెంగళరావు భవన్ లో శు క్రవారం జరిగిన పార్టీ సమావేశంలో అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.**
- **కార్యకర్తల ప్రాధాన్యతపై శ్రీ పొదెంఘాటైన సందేశం**

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 12**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను విజయం సాధింపజేసిన ప్రజలకు పూర్వ జిల్లా పార్టీ అధ్యక్షులు గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు నాయకులు ఎల్లప్పుడూ అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, కార్యకర్తలే పార్టీ బలం, పార్టీ ఆధారం, పార్టీ భవిష్యత్తు అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, లేనప్పటికీ పార్టీ



పతాకాన్ని ఎత్తిపట్టిన నిజాయితీగల సీనియర్ కార్యకర్తలు, స్థానిక నాయకులకు సముచిత గౌరవం, ఎన్నికలలో వారికి తగు స్థానాలు కల్పించి గౌరవించడం ద్వారా పార్టీ అభివృద్ధి, ఐక్యత కోసం ఈ విధానం కొనసాగాలని తెలిపారు.

కొత్త నాయకత్వం మంచిదే కాని%ొ% లిపార్టీని కష్టకాలంలో జండా మోసిన కార్యకర్తలను విస్మరించడం పార్టీకి చాలా పెద్ద నష్టం అని హితవు పలికారు. ఇటువంటి పరిస్థితులు కొనసాగితే పార్టీ విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉన్నదని, అది ఎవరికి కూడా మేలు కాదని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.

### చర్ల మండలంలోని వ్యవహారాలపై కఠిన వ్యాఖ్యలు

చర్ల మండలంలో జరిగిన మేజర్ గ్రామపంచాయతీ మరియు ఇతర పంచాయతీల ఎన్నికల్లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకుంటూ బహిరంగంగా TRS అభ్యర్థులకు సపోర్ట్ చేయడం తాను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నానని శ్రీ వీరయ్య గారు తెలిపారు

కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థులు ఉన్నప్పటికీ, తమ పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల



పక్షాన నిలబడి, కాంగ్రెస్ కార్యకర్తలను అవమానించే విధంగా వ్యవహరించడం అంగీకారయోగ్యం కాదని అన్నారు.

### ఒక మేజర్ పంచాయతీలో మాత్రమే కాకుండా

మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నిజాయితీగల కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడ నిలబడ్డా అక్కడ వారిని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి సంఘటనను పార్టీ గమనంలో ఉంచుకుంటుంది అని స్పష్టం చేశారు.

ఇలాంటి వ్యవహారాలు మళ్లీ పునరావృతమైతే, వ్యవస్థలో వ్యక్తుల కంటే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలే ఇంపార్టెంట్ వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితి రానీయను"లి అని ఆయన కఠినంగా హెచ్చరించారు.

కార్యకర్తలు ధైర్యంగా, ఐక్యతతో నిలబడితేనే పార్టీ ఒకే తాటిపై నడుస్తుంది. అవసరమైతే కార్యకర్తల తరఫున తానే ముందుంటానని, వారిని ఎవరూ నిర్లక్ష్యం చేయలేరని శ్రీ పొదెం వీరయ్య గారు స్పష్టం చేశారు.

దివ్య క్షేత్రంభద్రాచలం గ్రామపంచాయతీలో సర్పంచ్,&అధిక వార్డులలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి,

- **మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమమంచిర్యాల,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 12, 2025:**

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని వేమనపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల



అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు



తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ లో తెలంగాణ వాసి

**-స్వగ్రామం శనిగరంలో సంబరాలు**
**-బంధుమిత్రుల్లో వెల్లి విరస్తున్న ఆనందోత్సవాలు**
**హర్షం కనబరిచిన మాజీ ఎంపీపీ శ్రీకాంత్**

**జన సముద్రం న్యూస్, కోహెడ, డిసెంబర్ 12:**
**( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు ఉదయ్ కి అత్యంత అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఆయన సభ్యుడిగా నియమించబడ్డారు. పాలనా రంగంలో అనుభవం, దేశానికి చేసిన సేవ తదితర అంశాలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా అక్కడి ప్రధాని కీర్ స్టార్మర్ సిఫారసుతో ఆ దేశ రాజు చార్లెస్ ఉదయ్ నాగరాజును సే నెట్ సభ్యుడిగా నియమించారు. మనదేశంలోని రాజ్యసభ సభ్యుడి మాదిరిగా బ్రిటన్ దేశంలో హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా వ్యవహరిస్తారు. ఇక్కడ ఆరు సంవత్సరములు పదవీకాలం ఉండగా, ఆ దేశములో అది జీవిత కాలం సభ్యుడిగా ఉండే అవకాశం ఉంటుంది.



అరుదైన గౌరవం దక్కిందన్న వార్త వెలబడిన తర్వాత స్వగ్రామం శనిగరంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంతరావు-నిర్మల దంపతుల కుమారుడు ఉదయ్ నాగరాజు. హైదరాబాదులో ఇంటర్ వరకు చదివి, రామ్ టెక్ కళాశాలలో బీటెక్ చదివిన ఈయన ఉన్నత చదువుల కోసం బ్రిటన్ వెళ్లారు. అక్కడ కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్ డిగ్రీ తోపాటు పాలనా రంగంలో మాస్టర్ డిగ్రీ చేశారు. మనిషి నియంత్రణలోనే ఏఐ పనిచేస్తుందన్న దిశలో ఆయన విశేష కృషి చేశారు. సామాజిక సేవలో భాగంగా సమాజం- గమనం అన్న విషయంలో అధ్యయనం చేసి ఏకంగా ఆయన లీడర్షిప్ కోర్స్ ప్రారంభించి పలువురికి శిక్షణ ఇవ్వడం గమనార్హం. ఈ కోవలో పలువురు మేయర్లుగా ఇతర పరిపాలనాపరమైన సభ్యులుగా ఎన్నిక కూడా అయినట్లు సమాచారం. అలాగే గత ఏడాది అక్కడి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చవిచూశారు. పైగా ఈయన చేసిన సామాజిక సేవకు గాను అక్కడీ ప్రధానమంత్రి సనేట్ సభ్యుడుగా నియమిస్తూ , అరుదైన ఉన్నత అవకాశాన్ని కల్పించడం పట్ల గ్రామస్తులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేస్తున్నారు. కోహెడ మండలం కూరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ నాయకులు తిప్పారపు శ్రీకాంత్ నాగరాజు ఉదయ్ నియామకము పట్ల హర్షం కనబరుస్తూ, అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు సీట్స్ పంచి, సంబరాలు జరుపుకున్నట్లు వెల్లడించారు. వీరి తండ్రి నాగరాజ హనుమంతరావు సహితం నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్. పార్టీలో సేవలందించి మన్నాలను పొందారని కీర్తించారు. వారి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఉదయ్ నాగరాజు బంధువులు నాగరాజు రవీంద్రరావు, నాగరాజు శ్రీనివాసరావు లు అభినందనలను హర్షాన్ని వెలిబుచ్చారు.

# ఆలుబాక గ్రామంలో బిఆర్ఎస్ ప్రచారం వేడి

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, డిసెంబర్ 12:**



వెంకటాపురం మండలంలోని ఆలుబాక గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఈసారి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తుర్స ఆదిలక్ష్మి ప్రజల్లో మద్దతును బలంగా ఆకర్షిస్తున్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆదిలక్ష్మి బ్యాట్ గుర్తుకే మన ఓటు కోరుతూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి, తాగునీటి సమస్యలు, వీధిదీపాలు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామంలో ఆమెకు మంచి ఆదరణ కనిపిస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంటున్నాయి.

# నాగిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి అభివృద్ధి నా ధ్యేయం ..

**సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డి కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించండి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి**
**రాఘవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి...**
**గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా...**
**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా జక్క రాఘవేందర్ రెడ్డి...**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో:**





భువనగిరి మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి గారి బి. ఆర్. ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం నాగిరెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డి గారి s.no: 2 కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది.

సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామము అభివృద్ధి కావాలంటే నిజమైన సేవ చేసే నాయకుడు జక్క రాఘవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లు కు విజ్ఞప్తి చేశారు

ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ గౌడ్, మాజీ పిఎస్ీఎస్ చైర్మన్ బల్మూరి మదుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పార్టీ గౌడ్, అబ్బగాని వెంకట్ గౌడ్, బీరు మల్లయ్య, కేశవపట్నం రమేష్, కస్తూరి పండు, మధు, దేవేందర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, ముజీబ్, తాడెం రాజశేఖర్, పెంట నితీష్, నాగారం సూరజ్, అజయ్ తదితర నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

బోల్లపల్లి గ్రామం అభివృద్దే మా ధ్యేయం ..

# బోల్లపల్లి గ్రామం అభివృద్దే మా ధ్యేయం ..

- **నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా...**
- **బి.ఆర్.ఎస్. స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ గా బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి...**
- **ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...**
- **గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్**
- **ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...**



**యాదాద్రి భువనగిరి జిల్లా (జనసముద్రం)**

భువనగిరి మండలంలోని బో ల్లపల్లి గ్రామ గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపేందుకు బి. ఆర్. ఎస్. పార్టీ నాది శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ గా బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తున్న గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎలక్షన్లో పార్టీ సింబల్ ఉండదు గ్రామానికి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తారని అన్నారు సొంతంగా ఆ ఊరికి రావాల్సిన ఏ పార్టీ అధికారంలో ఉన్న వారికి వచ్చే నిధులు అభివృద్ధ కార్యక్రమాలు చేపడతామని అన్నారు పోటీ చేసిన అభ్యర్థి గ్రామ ప్రజల ఆశీస్సులు నమ్మకమే తన శక్తి అని పేర్కొన్న గ్రామ అభివృద్ధి మా ధ్యేయం ప్రతి ఇంటి సమస్యను అర్థం చేసుకొని ప్రభుత్వం దాకా తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చూపిస్తాం. అని వారు వెల్లడించారు. ప్రాథమిక వసతులు బలోపేతమే ప్రధాన లక్ష్యం అని గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ వ్యక్తం చేశారు. శుద్ధి నీటి కార్యక్రమాన్ని మరింత విస్తరణ చెరువు అభివృద్ధి %ఱ% వ్యవసాయానికి పూర్ణ సహకారం రహదారి డ్రైనేజ్ రోడ్లు పరిశుభ్రత వీధిదీపాల సౌకర్యాల పెంపు గ్రామంలో శాంతి భద్రతల పటిష్టత మహిళ శక్తీకరణ స్వయం ఉపాధి బడులు వృద్ధులు వికలాంగులకు మరింత ఆదరణ ప్రతి ఒక్కరి సంక్షేమమే మా సంకల్పం అంటూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికే చేరవేస్తూ మీరు ఇచ్చిన నమ్మకానికి తలొగ్గేలా ప్రతిరోజు కృషి చేయడం నా బాధ్యత అని వివరించారు ప్రజలే నాయకులు ప్రజలే మా బలం! మీ ఆశీస్సులు ఉంటే గులాబీ విజయ పథాకం జీలుగులలో ఎగురుతుందనే నమ్మకం ఉంది అని తో ఈ సందర్భంగా తెలిపారు. బొల్లెపల్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.. బృందం బి. ఆర్. ఎస్. వార్డు సభ్యుల అభ్యర్థ లను గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి గులాబీ జెండానే ఎగరడం ఖాయం అని సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తు గోదా రమాదేవి శ్రీనివాస్ ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సందెల సుధాకర్ మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి,, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోల్లపల్లి గ్రామం అభివృద్దే మా ధ్యేయం ..

- నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా...
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి...
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...
- గోదా భాగ్యలక్ష్మి మల్లేష్
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

యాదాద్రి భువనగిరి జిల్లా (జనసముద్రం)

భువనగిరి మండలంలో బోల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి ప్రచారం నిర్వహించారు. బొల్లెపల్లి గ్రామ ప్రజలకు గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ని మెజార్టీతో గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆశీస్సులు నమ్మకమే తన శక్తి అని పేర్కొన్న అభివృద్ధి మా ధ్యేయం ప్రతి ఇంటి సమస్యను అర్థం చేసుకొని ప్రభుత్వం



దాకా తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చూపిస్తాం. అని వారు వెల్లడించారు. ప్రాథమిక వసతులు బలోపేతమే ప్రధాన లక్ష్యం అని గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ వ్యక్తం చేశారు. శుద్ధి నీటి కార్యక్రమాన్ని మరింత విస్తరణ చెరువు అభివృద్ధి %ం% వ్యవసాయానికి పూర్తి సహకారం రహదారి డ్రైనేజ్ రోడ్ల పరిశుభ్రత వీధిదీపాల సౌకర్యాల పెంపు గ్రామంలో శాంతి భద్రతల పటిష్టత మహిళ శక్తీకరణ స్వయం ఉపాధి బడులు వృద్ధులు వికలాంగులకు మరింత ఆదరణ ప్రతి ఒక్కరి సంక్షేమమే మా సంకల్పం అంటూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికే చేరవేస్తూ మీరు ఇచ్చిన నమ్మకానికి తలోగ్గేలా ప్రతిరోజు కృషి చేయడం నా బాధ్యత అని వివరించారు ప్రజలే నాయకులు ప్రజలే మా బలం! మీ ఆశీస్సులు ఉంటే కాంగ్రెస్ విజయ పథాకం బో ల్లపల్లి ఎగురుతుందనే నమ్మకం ఉంది అని తో ఈ సందర్భంగా తెలిపారు. బొల్లెపల్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల భాగంగా బోల్లపల్లి గ్రామానికి వచ్చిన నిధులు ఇందిరమ్మ ఇండ్లు 40 హెచ్ఎండి నిధులు 40



లక్షలు గౌడ సంఘ భవనం 20 లక్షలు ఎస్సి సప్లై ఎస్సీ 15 లక్షలు హెచ్ఎఫ్ నిధులు ఆరు లక్షలు లొట్టకాలువ మరువత్తులు 6 ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి 50 లక్షలు కొత్త కరెంటు స్తంభాలకు కొత్త లైన్లు ట్రాన్స్ఫారములు పౌలం రేషన్ కార్డులు ఆడింగ్ 135 కొత్త రేషన్ కార్డు 120 ఎన్ ఆర్ జి ఎస్ 10 లక్షలు మండల పరిషత్ స్కూల్ 2.50 జిల్లా పరిషత్ స్కూల్ 15, లక్షలు, ప్రాథమిక సహకార సంఘం కు నూతన భవనం 20 లక్షలు మీ అమూల్యమైన గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ సీరియల్ నెంబర్ 2 కత్తెర గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, బృందం కాంగ్రెస్ పార్టీ. వార్డు సభ్యుల అభ్యర్థ లను గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి కాంగ్రెస్ జెండానే ఎగరడం ఖాయం అని సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తు గోదా భాగ్యలక్ష్మి మల్లేష్ ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావి వేణుగోపాల్ రెడ్డి , గుమ్మడెల్లి రమేష్, ప్రభాకర్ కొండల్,, శీను , దాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండా సోమవారం గ్రామం అభివృద్దే మా ధ్యేయం ..

- నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా...
- బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి...
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...
- సర్పంచ్ అభ్యర్థి జంగయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (జనసముద్రం)

భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపేందుకు బి. ఆర్. ఎస్. పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న జంగయ్య ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆశీస్సులు నమ్మకమే తన శక్తి అని పేర్కొన్న అభ్యర్థి జంగయ్య అభివృద్ధి మా ధ్యేయం ప్రతి ఇంటి సమస్యను అర్థం చేసుకొని ప్రభుత్వం దాకా తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చూపిస్తాం. అని వారు



వెల్లడించారు. ప్రాథమిక వసతులు బలోపేతమే ప్రధాన లక్ష్యం అని జంగయ్య వ్యక్తం చేశారు. శుద్ధి నీటి కార్యక్రమాన్ని మరింత విస్తరణ చెరువు అభివృద్ధి %ం% వ్యవసాయానికి పూర్తి సహకారం రహదారి డ్రైనేజ్ రోడ్ల పరిశుభ్రత వీధిదీపాల సౌకర్యాల పెంపు గ్రామంలో శాంతి భద్రతల పటిష్టత మహిళ శక్తీకరణ స్వయం ఉపాధి బడులు వృద్ధులు వికలాంగులకు మరింత ఆదరణ ప్రతి ఒక్కరి సంక్షేమమే మా సంకల్పం అంటూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికే చేరవేస్తూ మీరు ఇచ్చిన నమ్మకానికి తలోగ్గేలా ప్రతిరోజు కృషి చేయడం నా బాధ్యత అని వివరించారు ప్రజలే



నాయకులు ప్రజలే మా బలం! మీ ఆశీస్సులు ఉంటే గులాబీ విజయ పథాకం జేలుగులలో ఎగురుతుందనే నమ్మకం ఉంది అని తో ఈ సందర్భంగా తెలిపారు. నాగిరెడ్డిపల్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.. బృందం బి. ఆర్. ఎస్. వార్డు సభ్యుల అభ్యర్థ లను గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి గులాబీ జెండానే ఎగరడం ఖాయం అని సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తు జంగయ్య ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

జన సముద్రం న్యూస్, కోహెడ, డిసెంబర్ 12: ( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లాలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత కు సంబంధించి జరగనున్న పోలింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. జిల్లాలోని దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మిరుదొడ్డి తొగుట మండలాల్లో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

దుబ్బాక మండలంలో పెద్ద గుండవెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హబ్షీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. అలాగే

అక్బర్ పేట-భూం పల్లి మండలంలో పోతిరెడ్డి పేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్బర్ పేట-భూం పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖాజీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

మిర్దొడ్డి మండలంలో చెప్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్వాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

తొగుట మండలంలో గుడికందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద మాసన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గల సౌకర్యాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ,
జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని లైవ్ వెబ్ కాస్టింగ్ కొరకు నెట్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలి. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ కౌంటింగ్ సెంటర్ లో సౌకర్యంగా ఉండేలా పెద్ద గదిని ఎంచుకోవాలని ఆయా ఎంపీడీఓ లను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు ఎవ్వరికి కూడా ఫోన్ అనుమతి లేదని చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.
కలెక్టర్ వెంట ఆయా మండల ఎంపీడీవోలు, తాసిల్దార్ లు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 12, 2025:

ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను





వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల వాల్పోస్టర్ల విడుదల.

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 12 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

డిసెంబర్ 30వ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల వాల్ పోస్టర్స్%ం% ఆహ్వాన పత్రికలను విడుదల చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్. శ్రీ జితేష్ వి పాటిల్ ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ దామోదర్ రావు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు



# ఏపీ ఐ ఐ సి భూములు పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్.



జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12.

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల శుక్రవారం నాడు మాచర్ల మండలం రాయవరం గ్రామ పరిధిలోని ఏపీ ఐ ఐ సి కి చెందిన 207 ఎకరాల భూములను , వాటికి సంబంధించిన అప్రోచ్ రోడ్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గురజాల వి. మురళీకృష్ణ , మాచర్ల తాసిల్దార్ బి. వి కిరణ్ కుమార్ , మండల సర్వేయర్ ఎస్ .సల్మాన్ రాజు తదితర ఉన్నతాధికారులు






# పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం బాటలు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 12.

మాచర్ల నియోజకవర్గ పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం పటిష్ట బాటలు వేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులకు కలిపే అప్రోచ్ రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 11 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా వెల్దుర్తి మండలంలో ఎర్రబాలెం నుంచి మండాది వరకు 5.954 కి. మీ మేర రోడ్డుకు రూ. 2.79 కోట్లు, మాచర్ల మండల పరిధిలో ముత్యాలంపాడు నుంచి మంచికల్లు వరకు 0.413 కీ. మీ మేర రోడ్డుకు రూ. 0.23 లక్షలు, దుర్గి మండలంలో మాచర్ల కారంపూడి రోడ్డు నుంచి నిదానంపాడు వయా రాజానగరం వరకు 3.782 కీ.మీ మేర రోడ్డుకు రూ. 2.02 కోట్లు, దుర్గి -వినుకొండ అడ్డరోడ్డు నుంచి మించాలపాడు పోవు 3.439 కీ.మీ మేర రోడ్డుకు రూ. 2.36 కోట్లు, కారంపూడి మండలంలో మాచర్ల - నరసరావుపేట రోడ్డు నుంచి చినగార్లపాడు వయా చింతపల్లి వరకు 8.487 కీ.మీ మేర రోడ్డు రూ. 3.46 కోట్లు నిధులు కేటాయింపులు జరిపి, నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

అలానే నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు దొనకొండలో విద్యుత్ సరఫరా నిలిపివేత



దొనకొండ డిసెంబర్ 13 జన సముద్రం :

మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 13 - 12 - 2025 శనివారం

దొనకొండ పట్టణం ఎర్రబాలెం చిన్న గుడిపాడు పెద్దగుడిపాడు గంగదేవిపల్లి దొండపాడు నార్సింపల్లి బాధాపురం రామ్ రెడ్డిపల్లె పోలేపల్లి ఈ ఊర్లకు విద్యుత్ సరఫరాను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏ ఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు

కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన దొనకొండ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# అర్ధవీడు మండలం – దొనకొండ గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక సమీక్ష




అర్ధవీడు డిసెంబర్ 12(జనసముద్రం న్యూస్)

అర్ధవీడు మండలంలోని దొనకొండ గ్రామంలో ఎంపీడీవో షేక్ ఖాసిం పీరా ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి గ్రామస్థులతో తెర వెనుక పరస్పర చర్య నిర్వహించారు.

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణమే సరైన పరిష్కారాలు అందించే చర్యలు తీసుకున్నారు.

గ్రామస్థులు ప్రభుత్వ సేవలు తమ ఇంటి వద్దకే అందుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. సిబ్బంది వారు ఐ.వి.ఆర్. స్ కాల్స్‌కు స్పందించే ప్రాముఖ్యత, శానిటేషన్, పెన్షన్లు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్థులకు విపులంగా అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎంపీడీవో ఖాసిం పీరా ఈ సందర్భంగా పేర్కొన్నారు.


ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాసిం పీరా, సచివాలయ ఫంక్షనరీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాస్‌పోర్టు పోగొట్టుకున్న యువకుడు

జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 12

పోలవరం ప్రతినిధి జిలుగుమల్లి న్యూస్






ఏలూరు జిల్లా ,జీలుగుమిల్లి మండలం బర్రికలపాడు గ్రామానికి చెందిన పసుపులేటి బాలాజి (తండ్రి సత్యనారాయణ), వ్యవసాయశాఖలో పనిచేస్తున్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం నుండి ఆర్టీసీ బస్సులో జీలుగుమిల్లి వస్తుండగా మార్గమధ్యంలో బాలాజి వద్ద ఉన్న పాస్‌పోర్ట్ పోయినట్లు తెలిపారు. పాస్‌పోర్ట్ ఎక్కడ పడిపోయిందో తెలియకపోవడంతో ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

పాస్‌పోర్ట్ ఎవరికి దొరికినా దయచేసి సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా యజమానికి వెంటనే అందించవలసిందిగా కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఫోన్ నెంబర్ 9492739614

# గ్రామస్థాయిలో ప్రజాదర్బార్లు : యార్లగడ్డ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి





గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఉంగుటూరు మండలం పెద్దఆవుటపల్లి గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రస్తుతం క్లస్టర్ స్థాయికి తీసుకొచ్చామని రాబోయే కొద్ది రోజుల్లో దాన్ని గ్రామస్థాయిలో నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల వద్దకే అధికారులతో కలిసి వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలను ఒకే అర్జీ కాకుండా వేర్వేరుగా అర్జీల రూపంలో ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి తీసుకున్న అర్జీలను మొత్తం ఆన్లైన్ చేస్తున్నామని వారం రోజుల తర్వాత అర్జల స్థితిగతులను వివరిస్తూ అధికారులు తనకు నివేదిక సమర్పిస్తారని యార్లగడ్డ వివరించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాలని ప్రజాదర్బార్ లేదా గ్రామ సచివాలయాల్లో ఇంటి స్థలం కోసం దరఖాస్తులు అందజేయాలని యార్లగడ్డ సూచించారు. ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచేలా నాలుగు మండలాల్లోని రెవెన్యూ అధికారులు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు రెండు నెలల్లో ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసే వాళ్ళని సిబ్బంది కొరత ఉంటే పక్క మండలం నుంచి తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను తీసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, ఎన్ఎస్పి ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ గోపాలకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరావు, మండల టీడీపీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, దయాల రాజేశ్వరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, మేడేపల్లి రమ, అట్లూరి రామ్ కిరణ్, ఈసారి రవికుమార్, యార్లగడ్డ సాగర్, పడమట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు తిరుమలేశుని తృతీయ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ఈనెల 14 నుంచి 23 వరకు దివ్య మహోత్సవాలు
-తొమ్మిదిరోజులు,తొమ్మిది వాహనాలపై తొమ్మిది అవతారాల్లో శ్రీవారి దర్శనం







జనసముద్రంన్యూస్:
బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:12

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో తూర్పు తిరుమలగా ప్రఖ్యాతి చెందిన ఈ పవిత్రక్షేత్రం మరోసారిభక్తి,శ్రద్ధ,వైభవాలతారకమై నిలవబోతోంది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి తృతీయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 14వ తేదీ ఆదివారం నుండి 23వ తేదీ మంగళవారం వరకు భగవద్దివ్యానుభూతులతో సాగబోతున్నాయి. ఆదివారం నాడు నిర్వహించే అంకురార్పణ సేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి.

తొమ్మిది రోజుల 9 రకాల వాహనాలపై 9 దివ్య అవతారాల్లో ఆలయ మాడవీధుల్లో శ్రీవారు భక్తులకు దర్శనమీయనున్నారు.ప్రతి రోజు వాహనసేవ ప్రత్యేకత భక్తులను ఆధ్యాత్మికోల్లాసంతో నింపనుంది. ఉత్సవాల పదవరోజు మంగళవారం ఉదయం ముత్తైదువులచే నది జల సంగ్రహం,చక్రస్థానం,గోదా కళ్యాణం అనంతరం గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత శోభాయమానంగా జరగనుంది.శ్రీవారు రథంపై విహరించే ఈ క్షణాన్ని దర్శించడం భక్తులకు అదృష్టసిద్ధి.ప్రతి రోజూ తెల్లవారుజామున సుప్రభాత సేవతో ఆలయం మేల్కొంటుంది.అనంతరం విశేష పూజలు,వేదపండితుల ఘన పారాయణాలు, హెూమాలు,భక్తివాతావరణాన్నిమరింతప్రాకాశింపజేస్తాయి.చివరి రోజు పూర్ణాహుతి,తెప్పోత్సవసేవ కార్యక్రమం ఆధ్యాత్మికతను పరిపూర్ణం చేయనుంది. భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అల్పాహారం, అన్నప్రసాదం అందుబాటులో ఉంటాయి.


దూరదూరాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. గత రెండు సంవత్సరాలు భక్తుల అధికాదరణతో బ్రహ్మోత్సవాలు అద్భుతంగా జరిగాయని, ఈసారి భక్తుల రాక మరింతగా పెరగనున్నట్లు అంచనా వేసామని ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి తెలిపారు.భక్తులకు సుగమదర్శనం,పర్యాటకులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు.

భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం, తీర్థప్రసాదాలు, కటాక్షంపొందాలని ఆలయ కమిటీ వినతిపూర్వకంగా కోరింది.

# గుడివాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి.. ముత్యాల అంగీ సమర్పించిన భక్తులు







జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.12.

తొలిసారిగా గుడివాడ వెంకటేశ్వర స్వామి వారికి...ముత్తంగి సేవ పూజలు నిర్వహిస్తున్నాం:వేద పండితులు గుడివాడ పట్టణం జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తులు డాక్టర్ చాగంటిపాటి రాజ్ కుమార్ డాక్టర్ సౌజన్య దంపతులు ముత్యాలఅంగీ (కటివాలయం)ను శుక్రవారం స్వామివారికి సమర్పించారు.

ముందుగా జగన్నాధపురం వీధుల్లో మేళా తాళాలు, గోష్టి సభ్యుల కోలాట నృత్యాల మధ్య స్వామివారికి సమర్పించనున్న ముత్యాల అంగీను ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం.

దేవస్థాన మండపంలో నిర్వహించిన భక్తులు రాజ్ కుమార్ దంపతులు... దేవస్థానం ఈవో కందుల గోపాలరావుకు ముత్యాల అంగీను అందజేశారు.

అనంతరం ముత్యాల అంగీని భక్తుల సందర్శనార్థం మండపంలో ప్రదర్శించారు.

**ఈ సందర్భంగా గోపాలరావు భక్తుల ఉద్దేశించి మాట్లాడుతూ.**

అనేక ప్రత్యేకతలతో తమిళనాడులో రూపొందించిన ముత్యాల అంగీను భక్తులు నేడు స్వామివారికి సమర్పించినట్లు తెలిపారు.

ఈ అంగీతో స్వామివారికి వైష్ణవ సాంప్రదాయం ప్రకారంముత్తంగి సేవ పూజలు నిర్వహిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఈ సేవను నిర్వహించడం తొలిసారి అని ఈవో గోపాలరావు చెప్పారు.

ఈనెల 16వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు నిర్వహించే ధనుర్మాస ఉత్సవ వేడుకల్లో స్వామివారికి ముత్తంగి సేవ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈవో గోపాలరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరాం ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, ఆండాళ్ గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ పట్టభద్రులకు స్థానికంగా సాఫ్ట్వేర్ శిక్షణ : యార్లగడ్డ







గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్

ఇంజనీరింగ్ పూర్తి చేసిన పట్టభద్రులకు గన్నవరంలోనే సాఫ్ట్వేర్ శిక్షణ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ పూర్తి చేసిన పట్టభద్రులు సాఫ్ట్వేర్ రంగంలో శిక్షణ కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హైదరాబాద్ లాంటి నగరాలకు తరలి వెళ్తున్నారని ఇలాంటి వారికి స్థానికంగానే శిక్షణ ఇచ్చేలా హెచ్.సి.ఎల్ సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నామని యార్లగడ్డ పేర్కొన్నారు. తమ ప్రయత్నాలు ఫలించి జనవరి నుంచి ఇక్కడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగవ పిల్లల పండుగ, బాలోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ**

నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ప్రస్తుతం పాఠశాల్లో తొమ్మిది, పది, చదువుకుంటున్న విద్యార్థులందరూ చదువు పూర్తి చేసుకునే నాటికి స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర బడ్జెట్ను పది రెట్లు పెంచిన ఘనత చంద్రబాబు కే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేసిన కృషి వల్లే విశాఖపట్నంలో 17 మిలియన్ డాలర్లు పెట్టుబడితో గూగుల్ సంస్థ ఏర్పాటు అవుతుంది అన్నారు.

పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ఎన్నో కష్టాలను భరించి చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి బాగా చదువుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభ ను వెలికితీసేందుకు బాలోత్సవాలు ఉపయోగపడతాయన్నారు.

ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులని యార్లగడ్డ అభినందించారు.

ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ఇంచార్జ్ సర్పంచ్ పాలడుగు నాని, ఎంపిటిసి పడమట రంగారావు, నాయకులు దేవినేని సులోచన, బోడపాటి రవి, చిమటా రవివర్మ, నిర్వాహకులు పూర్ణచంద్రరావు, కర్ర వరప్రసాద్, గన్నే వెంకట్రావ్, మద్దూకూరి విజయకుమార్, కొల్లి సత్య జగదీశ్వరరావు, జాస్తి విజయభూషణ్‌కుమార్,అనుమోలువెంకటేశ్వరరావు, హెచ్.ఎం కోడె పార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా యార్లగడ్డ విద్యార్థినివిద్యార్థులతో కరచలనం చేస్తూ, ఫోటోలు దిగుతూ వారిని ఉత్సాహపరచారు.

# పల్లెబాట కార్యక్రమం లో పాల్గొన్న యనమల మదన్మోహన్ - పూలతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించిన గ్రామ ప్రజలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 12

పల్లెబాట కార్యక్రమంలో భాగంగా.. మూడవరోజు ఆప్పకొండయ్య పల్లి గ్రామం గంగనపల్లి మరియు ఉత్తరమేట్ హరిజనవాడలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ . త్రాగునీటి సమస్య తో పాటు పలు సమస్యలను విన్నవించుకున్న గ్రామ ప్రజలు. సానుకూలంగా స్పందించి మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన యనమల మదన్మోహన్





మదన్మోహన్ వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ క్లస్టర్ కన్వీనర్ శంకారపు జై రామ్ దళిత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు , మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మధ్యరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి,కావలి కిరణ్, చింతకుంటపల్లి బాబు, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్య,దిన్నెపాడు చెరువు అధ్యక్షు మోహన్ రెడ్డి, నారాయణ రెడ్డి, గజేంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బసయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య,విశ్వనాథ,శ్రీను,లోకా,చిన్న సుబ్బరాయుడు, చిన్న గంగన్న, గంగయ్య, వెంకటరమణ, రమేష్, మల్లి,బాబు, వీరయ్య, నాగేష్, చంద్ర, నాగేశ్వర రావు,మాలమడకలాయమ, గేన్నె సీను,ఆవుల వీరయ్య, దిన్నెపాడు నాగేష్, మల్లికార్జున, ఓం శివ, వెంకటేష్,టిడిపి నాయకులు కావలి ఆంజనేయులు గారు, గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, ఆదిమూలం గంగయ్య,తెలుగు యువత అధ్యక్షుడు ధర్మారెడ్డి, పక్కిరయ్య ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివశంకర్, సురేంద్ర రాజు,బోసు యాదవ్,డీలర్ అన్వర్ భాష, రిజ్వాన్, సహదేవ,చింతకుంటపల్లి రామచంద్ర,గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**రామాపురం, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 12:**
విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలని..రామాపురంమండలంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్‌నిశాంత్‌కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.... విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నప్పుడు రాసుకున్న నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థులు రాసుకుంటున్న నోటు పుస్తకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సరిగా రాసుకుంటున్నారా లేదా అనే అంశంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న నీటి వసతి, పాఠశాలలో పారిశుధ్యం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తగు సూచనలు చేశారు. విద్యార్థులుపరీక్ష రాస్తుండగా స్వయంగా తనిఖీ చేశారు.




# అరాచకం రాజ్యమేలిన చోట..

## అభివృద్ధే తారక మంత్రం..! గంధం మల్లయ్య

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 12**
అరాచకం రాజ్యమేలిన చోట.. అభివృద్ధే తారక మంత్రం..! కూటమి ప్రభుత్వం లో దశాబ్దాల నుంచి పడకేసిన 22 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం కొరకు 11కోట్ల రూపాయల నిధులు కేటాయించిన ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ కి అభినందనలు తెలిపిన చల్లా. పెద్ది రాజు.



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 12.**
అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన వడ్డే వెంకట్ కి దుర్గి మండలం అడిగొప్పల గ్రామ వడ్డెర నాయకుడు చల్లా. పెద్ది రాజు వడ్డే వెంకట్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి వడ్డెర సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయడం జరిగిందని నేడు ఆ కృషికి ఫలితంగా ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకం జరిగినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.

# ఒంటిమిట్ట నుకడపలోనే కొనసాగించే వరకు జేఏసీ ఆందోళనలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 12:**
ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలో కొనసాగించే ప్రకటన వచ్చేంతవరకు జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులురాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలిపారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు దీక్షలు చేస్తున్న వారికి పండ్ల రసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 తేదీ వరకు ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను రాయచోటి జిల్లాలో కలిపే ప్రతిపాదనలకు ప్రజల నుండి అభిప్రాయాలను వ్యక్తం చేయాలని ప్రభుత్వం కోరిందన్నారు ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోని కొనసాగాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ప్రజల ఆకాంక్షలను తెలియజేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల భావితరాల కోసం ఒంటిమిట్టను కడప జిల్లాలోని కొనసాగించాలని లేనిపక్షంలో రాజంపేటను జిల్లా చేయాలని కోరారు. నిరాహార దీక్షలో రేవేళ్ళ బాలమునయ్య పత్తి కృష్ణయ్య మాడ వెంకటసుబ్బయ్య శ్రీనివాసులు తిరుపాలు వెంకటసుబ్బారెడ్డి ఉన్నారు ఈ కార్యక్రమంలో లాయర్ రామదాసు ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరి గంగిరెడ్డి బిజెపి నాయకులు బాలరాజు శివరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వాటర్ షెడ్ పనులు జాతికి అంకితం





**లక్కీరెడ్డి పల్లి,జనసముద్రసం న్యూస్,డిసెంబర్ 12**
లక్కీరెడ్డిపల్లి బి ఎర్రగుడి ప్రాజెక్టు కోనంపేట పంచాయతీ నందు వాటర్ షెడ్ లో చేసిన పనులను టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ జల హారతి ఇచ్చి జాతికి అంకితం చేయడం జరిగింది. ఈ వాటర్షెడ్ పనుల వలన భూగర్భ జలాలు గణనీయంగా పెరగడంతో గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.
కార్యక్రమంలో భాగంగా...ఫారం ఫండ్ గుంతకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు దక్కిరెడ్డిపల్లి ఓబులేసు, లక్కిరెడ్డిపల్లి మండలం ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్,తెలుగుదేశం పార్టీ , కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ , దప్పేపల్లి సర్పంచ్‌కేశవయ్య,టిడిపినాయకులు వెంకటనారాయణ, అబ్దుల్ రజాక్,యోగాంజనేయులు రెడ్డి, నాగమల్లయ్య నాయుడు, మాజీ ఎంపీటీసీ చిన్న గంగయ్య, కావలి ఆంజనేయులు, బిజెపి కృష్ణయ్య,కావలి వెంకటరమణ పీరయ్య,తెలుగు యువత అధ్యక్షుడు ధర్మారెడ్డి, ఫకీరయ్య, ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివశంకర్, బాలే పెద్ద రెడ్డప్ప, పెండ్యం రామాంజనేయులు, మహిళా నాయకురాలు లలితమ్మ, చలపతి,వాటర్ షెడ్ చైర్మన్లు కమిటీ మెంబర్లు, పిఓ వెంకట్రామిరెడ్డి జె ఈ నరసింహారెడ్డి, పి డి వెంకటరమణ, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు

# అప్రోచ్ రోడ్డును, ఎపిక్ భూములను పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా గురజాల, మాచర్ల రెవెన్యూ అధికారులు






**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, డిసెంబర్ 12**
జిల్లా మేజిస్ట్రేట్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ది.12.12.2025 అనగా శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని రాయవరం గ్రామ పరిధిలోని 207 ఎకరాలు ఎపిక్ భూములను, వాటికి సంబంధించిన అప్రోచ్ రోడ్డును తనిఖీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమములో గురజాల రెవెన్యూ డివిజినల్ అధికారి వి. మురళీకృష్ణ, గురజాల రెవెన్యూ సిబ్బంది మరియు మాచర్ల తహసిల్దార్ బి.కిరణ్ కుమార్, యస్.సాల్మన్ రాజు, మండల సర్వేయర్, మాచర్ల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పసుపు. ఎర్రరంగు అట్టలతో తామర, తెల్ల దోమను నివారించవచ్చు.

## ఉద్యానవ న శాఖాధికారి ఆదిరెడ్డి.



**పుల్లల చెరువు,డిసెంబర్ 13 జనసముద్రం న్యూస్.**
మిర్చి పంటలో పసుపు,నీలిరంగు అట్టలను ఎకరానికి 30 నుండి 40 ఏర్పాటుచేసుకొని పంట ఎత్తులో ఇటికి పొలంలో ఉంచడంవల్ల తామర పురుగు, తెల్లదొమ పురుగులనువ్ వాటి వుధృతిని తగ్గించుకోవచ్చునని ఎర్రగొండపాలెం ఉద్యానవన శాఖాధికారి ఆదిరెడ్డి అన్నారు.మండలంలోని రంగణపాలెం, చాపల మడుగు,శతకొడు,ముటుకు లగ్రామంలో రైతులు సాగుచేసిన మిర్చి,ఉద్యాన పంటలను శుక్రవారం పరిశీలించారు.మిర్చి సాగు చేసే రైతులు మిర్చి పంటకు రక్షక పంటలుగా జొన్న,సజ్జ వంటి పైర్లనుమిర్చి పంట చూడు 3..4 వరుసలు వేసుకుంటే రసం పీల్చు పురుగు ల నివారణ, ఉధృతిని అరికట్ట వచ్చున్నారు.మిర్చి పంటలో పసుపు,నీలిరంగు అట్టలను ఎకరానికి 30 నుండి 40 ఏర్పాటుచేసుకొని పొలంలో ఉంచడం వల తామర పురుగు,తెల్ల దోమ పురుగులను వాటి ఉధృతిని తగ్గించుకోవచ్చునన్నారు. అదేవిధంగా కొత్తగా మిరప సాగు చేసిన రైతులు ప్రి పోనిల్ గుళికలను ఎకరానికి 8 కేజీల చొప్పున చల్లుకోవడం ద్వారా తామర పురుగును 45 రోజుల వరకు సమర్ధవంతంగా అరికట్ట వచ్చని ఆయన తెలిపారు.బవేరియాబాసియేన లేదా వర్టిసిలియంగాని లీటర్ నీటికి ఐదు గ్రాముల చొప్పున ఐదు రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పిచికారీ చేస్తే తామర పురుగును న8వారించవచ్చునన్నారు. అదే విధంగా 10000 పిపి ఎం వేపనునే రెండు మిల్లి లీటర్ల చొప్పున పురుగుల మందుతో కలిపి పిచికారీ చేయడం వల్ల తామరపురుగులను మిరపలో సమర్ధవంతంగా అరికట్ట వచ్చున్నారు అన్ని గ్రామాలలో తామర పురుగు నివారణ గురించి అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో పీఎం.కొటేశ్వరరావునాయక్,చాపల మడుగు వివిఏ హరిజన నాయక్,రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ఘటనపై బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ దిగ్భ్రాంతి

- బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరిన రామచంద్రయాదవ్

**విజయవాడ:మంగళగిరి,డిసెంబర్ 12 జనసముద్రం ప్రతినిధి సురేష్**
అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో యాత్రికుల బస్సు లోయలో పడిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘోర దుర్ఘటనలో చిత్తూరు జిల్లాకు చెందిన ఎనిమిది మంది యాత్రికులు అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
రాష్ట్రంలో తరచూ ఘోర రోడ్డు ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని రామచంద్రయాదవ్ అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు, ట్రావెల్స్ బస్సుల ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను అన్వేషించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, రవాణా, రోడ్డు భద్రతా నిపుణులతో ఒక ఉన్నత స్థాయి కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని రామచంద్రయాదవ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# తడి,పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలి




**పుల్లల చెరువు,డిసెంబర్ 13 జనసముద్రం న్యూస్.**
మండలంలోని ముటుకు ల గ్రామంలో గలచెత్త నుండి సంపద కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు.చెత్త నుండి సంపద కేంద్రంలో ఎటువంటి కార్యకలాపాలు జరగకపోవడం పట్ల డిపివో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.
క్లాస్ మిత్రాలు హౌస్ హోల్డ్స్ వద్దే తడి,పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలి.తడి చెత్తను నాడెప్ తొట్లనందు వేసి వర్మీ ప్రాసెసింగ్ కొరకు తయారు చేయాలన్నారు. పొడి చెత్తను డ్రై పిట్ నందు వేసి ప్రతి గురువారం సేల్స్ డే కావున ఆరోజు వాటిని అమ్మి నిధులను పంచాయతీకి జమచేయాలని ఆయన తెలిపారు. నిర్లక్ష్యం వహించిన పంచాయతీ అభివృద్ధి అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆయన ఆదేశించారు.కేంద్రాన్ని పూర్తి స్థాయి కార్యకళాపాలతో ఫంక్షన్లోకి తీసుకురావాలని పంచాయతీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.ప్రతి 15 రోజులకొకసారి అన్ని ఓ.హెచ్.ఎస్ ఆర్ ట్యాంకులను పూర్తిగా శుభ్రపరచాలని, శుభ్ర పరచిన తర్వాత ట్యాంకులను పూర్తిగా నీటితో నింపి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలన్నారు.నీటి నమూనాలను పరీక్షించి ఎలాంటి కలుషితం లేకుండా నిర్ధారించాలని ఆయన తెలిపారు. బోర్ల నీటి నమూనాలను ఇంజినీరింగ్ అసిస్టెంట్ సహాయంతో ఫీల్డ్ టెస్ట్ కిట్ ద్వారా ప్రజల సమక్షం లో పరీక్షించాలని,పరీక్షల వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగు నీరు అందించడంలో బాధ్యతాయుతంగా తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రతి ఇంటి పన్ను ఆన్లైన్ విధానం ద్వారా ముఖ్యంగా క్యూ ఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పారదర్శక వసూళ్లతో గ్రామ పంచాయతీ ఆదాయ వనరులు
పెరుగుతాయని,అభివృద్ధి వేగవంతం అవుఘునందన్నారు. ఇంటి పన్ను వసూళ్లు ప్రచారంలో భాగంగా ప్రధాన వీధుల్లో స్టిక్కర్లు అతికించడం ద్వారా ఇంటిపన్ను వసూలు పురోగతి వేగవంతం అవుతుందని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలో రోజువారీ శానిటేషన్ పనులు సమయానుసారంగా నిర్వహించాలని,డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ నాణ్యతను పెంచాలన్నారు. స్వామిర్వ మ్యాపింగ్ డేటా అప్లోడ్ ఖచ్చితంగా పూర్తి చేయాలని,చెత్త కుప్పలు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై ఉండకూడదని,వెంటనే క్లియర్ చేయాలని ఆయన ఆదేశించారు.గ్రామస్థాయిలో పారిశుద్ధ్య కార్డులు,ఫోటోలు,అప్లోడ్ సమయానికి చేయాలన్నారు.క్లినఅండ్ గ్రీన్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అందరు పిడివో లు తమ పరిదిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.అందరూ అధికారులు సూచనలను ఖచ్చితంగా పాటించి,గ్రామాలలో శుభ్రతను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,పిడివోలు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 12 ద్వారకాతిరుమల.**
డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు అన్నారు. ద్వారకాతిరుమల మండల పరిధిలోని పంగిడిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు బృందం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు.
ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించినప్పుడు 112, కి డ్రగ్స్ , మాదకద్రవ్యాలు1972 కి హెల్ప్ లైన్లకు సమాచారం ఇవ్వాలని చదువుపై దృష్టి పెట్టి మొబైల్ ను పరిమితంగా ఉపయోగించాలని వారు విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, మహిళ సీఐ సుబ్బారావు , భీమడోలు సీఐ విల్సన్, ఈగల్ టీం ఏఎస్ఐ ఉదయభాస్కర్, ఎస్సై టి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 12 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శుక్రవారం తణుకు వాస్తవ్యులు జి ఎస్ రామచంద్రరావు దంపతులు 1,00,116/-రూపాయలు ఆలయ కార్యాలయంలో జమ చేశారు.
దాతలకి దేవస్థానంఏఈఓ నటరాజు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 12 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శుక్రవారం హైదరాబాదు వాస్తవ్యులు మాచిరాజు వెంకట సత్య సర్వేశ్వర సాయిరామ్ దంపతులు 2,50,000/-రూపాయలు ఆలయ కార్యాలయంలో చెక్ ద్వారా జమ చేశారు. దాతలకి దేవస్థానం సూపర్నెంట్ హయగ్రీవ చార్యులు బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# శ్రీ సిమెంట్ యాజమాన్యం సారధ్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 12**
పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని కాచవరం గ్రామంలో శ్రీ సిమెంట్ యాజమాన్యం సారథ్యంలో (సిఎస్ఆర్) అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు వితరణ చేశారు. గురువారం కాచవరం గ్రామంలో సుమారు 3 లక్షల రూ.లతో ఏర్పాటు చేసిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రారంభించారు.
అనంతరం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడల్లో భాగంగా క్రీడా పరికరాల కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మాట్లాడుతూ.. సిఎస్ ఆర్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి చేసే కార్యక్రమాలకు కూడా త్వరలో స్వీకారం చుడతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీ సిమెంట్ యాజమాన్యం పెద్దలు కె.శ్రీనివాసరావు,ఎస్.లక్ష్మీనారాయణ,రహీం, ఎస్.గురవయ్య, బి.సురేష్, జె.అనిమి రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రగడవరంలో ఎక్సైంజ్ పోలీస్ దాడులు






**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 12**

ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో దాడులు నిర్వహించగా ఇస్లావతు దివ్య అను మహిళ వద్ద నుండి (06) లీటర్ల నాటు సారాయిని స్వాధీనపరచుకుని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనదని ఎక్సైజ్ సి ఐ పి.అశోక్ తెలిపారు.

ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ ఐ అబ్దుల్ ఖలీల్ మరియు ఎస్ ఐ జె. జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపినారు.

అలాగే చింతలపూడి మండలం పరిధిలోని చింతలపూడి మరియు ప్రగడవరం గ్రామాలలోని లైసెన్స్ కలిగిన మద్యం దుకాణాలను పరిశీలించి సంబంధిత షాపు యజమానులకు ఎక్సైజ్ శాఖ నియమావళి ప్రకారం వ్యాపారం నిర్వహించాలని, అన్ని మద్యం సీసాలను " ఏ. పి. ఎక్సైజ్ సురక్షా " యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచనలు ఇచ్చినట్లుగా చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపారు.

# మంత్రి సతీమణిమండిపల్లె హరితమ్మకు ఒంటిమిట్టలో ఘన స్వాగతం




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 12:**

రమణ శాఖా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి మండిపల్లి హరితమ్మ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రివర్యులు టి జి భరత్ సతీమణితో కలిసి శుక్రవారం సాయంత్రం ఒంటిమిట్ట శ్రీ కోదండరాం స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా మండిపల్లి సతీమణి హరితమ్మకు ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కోమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. హరిత మ్మగారికి శాలువా వేసి గజములతో నాయకులు సత్కరించడం జరిగింది. అలాగే టీజీ భరత్ సతీమణి కి స్థానిక నాయకులు స్వాగతం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, డాక్టర్ కృష్ణ,కృష్ణారెడ్డి శ్రీనివాసరెడ్డి రామకృష్ణారెడ్డి సయ్యద్ చాంద్ భాషా, సుధాకర్ రెడ్డి, మంటపంపల్లి భాష బొబ్బిలి రాయుడు కల్లా ఎల్లయ్య, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకుల స్వాగతం పట్ల మంత్రి సతీమణి హరితమ్మ హర్షం వ్యక్తం చేసి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీ ఐ ఐ సి భూములు పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్.






**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 12.**

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల శుక్రవారం నాడు మాచర్ల మండలం రాయవరం గ్రామ పరిధిలోని ఏపీ ఐ ఐ సి కి చెందిన 207 ఎకరాల భూములను , వాటికి సంబంధించిన అప్రోచ్ రోడ్డు తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి గురజాల వి. మురళీకృష్ణ , మాచర్ల తాసిల్దార్ బి. బి కిరణ్ కుమార్ , మండల సర్వేయర్ ఎస్ .సాల్మన్ రాజు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



**GOVERNMENT OF ANDHRA PRADESH**
ABSTRACT

Agricultural Marketing Department – Agricultural Market Committees – Constitution of Agricultural Market Committee, Durgi, Palnadu District - Notification - Orders - Issued.

AGRICULTURE AND COOPERATION (MKTG-I) DEPARTMENT

G.O.Rt.No.1070 Dated:12.12.2025.
Read:

The Director of Agricultural Marketing, AP., Guntur, e-file bearing No. AGC05-11021/227/2025-STATUTORYSEC-MRKT, dated:10.12.2025.

***

**ORDER**:
The following notification shall be published in the next issue of the Andhra Pradesh Extraordinary Gazette:

NOTIFICATION
In exercise of the powers conferred under Section 6(1) read with sub-sections (1)(2)&(3) of Section 5 of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (Act 16 of 1966), the Government of Andhra Pradesh hereby constitute the Agricultural Market Committee, Durgi, Palnadu District with the following members for a period of one year:-

| Sl. No | Name and father name S/Sri/Smt. | Nominated as |
|---|---|---|
| 1. | Sri Julakanti Brahmananda Reddy Hon'ble MLA, Macherla | Honorary Chairman |
| 2. | Linga Brahmaiah S/o Gopaiah | Chairman |
| 3. | Munugoti Satyanarayana S/o Narayana | Vice Chairman |
| 4. | Manda Mariyadasu S/o Yesu Danam | Member |
| 5. | Komera Nagalakshmi W/o Lakshmaiah | Member |
| 6. | Shaik Khasim Saida S/o Abdul Latheef | Member |
| 7. | Nallabirudu Sujatha W/o Peda Narasimha Rao | Member |
| 8. | Kalva Premakumari W/o Peraiah | Member |
| 9. | Janki Narasimharao S/o Venkateswarlu | Member |
| 10. | Mullapati Konda S/o Kotaiah | Member |
| 11. | Dodda Venkateswarlu S/o Narasaiah | Member |
| 12. | Yekasiri Amani W/o Anjaneyulu | Member |
| 13. | Gundala Rajeswari W/o Mangaiah | Member |
| 14. | Ambati Lakshmi Parvathi W/o Venkateswarlu | Member |
| 15. | Karnati Mahesh S/o Nageswararao | Member |
| 16. | Dara Lakshmi W/o Venkata Raghava Rao | Member |
| 17. | President, PACS, Durgi | Member |
| 18. | Asst.Director of Agriculture, Macherla | Member |
| 19. | Sarpanch, Gram Panchayath, Durgi | Member |
| 20. | District Agri Trade and Marketing Officer, Palnadu District | Member |

# దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ లో నియామకం

**జనసముద్రంన్యూస్ , మాచర్ల, డిసెంబర్ 12**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన లింగా బ్రహ్మయ్య చౌదరి, వైస్ చైర్మన్ గా మునుగోటి సత్యనారాయణ, మరో 18 మందిని సభ్యులుగా నియమిస్తూ ఏపీ ప్రభుత్వం 12.12.2025 అనగా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవం పురస్కరించుకొని మాచర్ల ప్రభుత్వ వైద్యశాల నందు మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల న్యాయ అవగాహన సదస్సు.

**జనసముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 12.**

సార్వత్రికఆరోగ్య రక్షణ దినోత్సవం పురస్కరించుకొని మాచర్ల ప్రభుత్వ వైద్యశాల నందు మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉండవలసిన అవసరం ఉంది ప్రజలకు ఆరోగ్య సేవలను సౌకగా సకాలంలో అందించాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా ఒక తీర్మానం చేయడం జరిగింది. ఆ తీర్మానం చేసినటువంటి డిసెంబర్ 12న ప్రతి సంవత్సరం సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది కాబట్టి వైద్యులు ప్రజలు ఆర్థిక స్థితిగతులను గమనించి వారికి సాధ్యమైనంత వరకు వైద్య వైద్య సేవలు అందించవలసిన బాధ్యత డాక్టర్లపై ఉందన్నారు కాబట్టి డాక్టర్లు ఈ సామాజిక బాధ్యతను శ్రద్ధతో నిర్వర్తించిప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకురావలసిందిగా కోరారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ సమాజంలో పేద బడుగు వర్గాలకు వర్తమాన కాలంలో వైద్యం చాలా ఖరీదు అంశంగా మారిందని కాబట్టి డాక్టర్లు తమ సేవలను పేద బడుగు వర్గాల వారికి నిత్యం అందుబాటులో ఉంచి వైద్య నారాయణ హరి నానుడిని నిజం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యుడు కే .ఆచారి , మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై .రమేష్ బాబు కార్యదర్శి పి .అనిల్ కుమార్ పాల్గొన్నారు.





# కోటపాడు చెరువులో 11.40 లక్షల చేప పిల్లల విడిచివేత

## రాజంపేట టిడిపి ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజు చొరవతో కార్యక్రమం

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 12:**

కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కోటపాడు సమీపంలో సోమశిల వెనుక జలాలలో శుక్ర వారం రాష్ట్ర మత్స్యపాలన అభివృద్ధి కార్యక్రమం భాగంగా 12 లక్షల చేప పిల్లలను ఘనంగా విడిచివేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తి పెంపు, గ్రామీణ మత్స్యకారుల ఆదాయ వృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, అలాగే రాజంపేట తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజు చొరవతో నిర్వహించడం జరిగింది.

**అధికారుల సమక్షంలో చేపట్టిన చేప పిల్లల విడుదల**

చేప పిల్లల విడిచివేత కార్యక్రమానికి కడప డిడి నాగయ్య, అన్నమయ్య డీఎఫ్ఓ సుస్మిత, ఎఫ్ డి ఓ లు ఏ. కిరణ్‌కుమార్, ఆర్. బాలరాజు, వి ఎఫ్ ఏ లు నూరి మస్తానమ్మ, ప్రసన్న క్రాంతి, సి. బాలకుమారరెడ్డి పాల్గొన్నారు. ఫీల్డ్ సిబ్బందిగా నిత్యపూజ, రమణ, కులయప్ప తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం మొత్తం ప్రభుత్వ మత్స్యపాలన శాఖ పర్యవేక్షణలో సజావుగా కొనసాగింది. మొత్తం 11.40 లక్షలు (80–100 ఎం ఎం సైజ్) చేప పిల్లలు ఉచితంగా వదలడం జరిగింది. ఇందులో కట్ల 0.30 లక్షలు, రోహు 3.90 లక్షలు మరియు మృగాల 7.20 లక్షలు ఇవి ప్రభుత్వ ఫిష్ సీడ్ ఫార్మ్, కడప క్షేత్రం లో పెంచడంజరిగిందన్నారు.





ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బెస్టా కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. మత్స్యకార కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. చేప పిల్లల విడిచివేతతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చెరువుల ఉత్పత్తి శక్తి మరింత బలపడుతుందని తెలిపారు.

**ఎంపీడీవో సుజాతమ్మ, సిఐ నరసింహరాజు, ఫారెస్ట్ అధికారుల సమన్వయం**

కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ఎంపీడీవో సుజాతమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహరాజు, ఫారెస్ట్ శాఖ అధికారులు కీలక పాత్ర పోషించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజా నిర్వహణ సజావుగా ఉండేలా సమన్వయం జరిపారు.

స్థానిక ప్రజలు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**గ్రామీణ మత్స్యకారులకు కొత్త ఆశలు %-% ఆర్థిక వ్యవస్థకు ఊతం**

చేప పిల్లల విడిచివేతతో గ్రామీణ మత్స్యకారుల ఆదాయం పెరగడం, చేపల ఉత్పత్తిలో పెరుగుదల, చెరువులో జీవవైవిధ్యం పునరుద్ధరణ, స్థానిక ఉపాధి అవకాశాలు పెరగడం వంటి ప్రయోజనాలు కలుగనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు ఎస్వి రమణ ఈశ్వరయ్యబిజెపి నాయకులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఒంటిమిట్ట కోదండ రాముడని దర్శించుకున్న మంత్రుల సతీమణులు మండిపల్లి హరిత, టీ జీ శిల్ప

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 12**

కడప జిల్లా ఒంటిమిట్టలో అతి ప్రాచీనంగా, ఆధ్యాత్మికంగా, రెండవ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ కోదండరామస్వామి దేవాలయం శుక్రవారం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత రెడ్డి, టీజీ భరత్ సతీమణి శిల్ప లు భక్తి శ్రద్ధలతో ఆలయ దర్శనార్థం విచ్చేయగా, వారి రాకతో ఆలయ ప్రాంగణంలో ఉత్సాహం నెలకొంది. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రత్యేక దైవ దర్శనం కల్పించి, శ్రీ సీతారాముల వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రోచ్చారణలతో సాగిన పూజా విధుల సమయంలో అతిథులకు భక్తిపూర్వకంగా హారతులు సమర్పించారు. అనంతరం దేవస్థానం అధికారులు వీరికి తీర్థప్రసాదాలు అందజేసి ఆలయ చారిత్రక ప్రాధాన్యం, వార్షిక రామకళ్యాణ మహోత్సవ వైభవం, భక్తులను ఆకట్టుకునే ఈ క్షేత్రం ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ శిల్ప సంపదను అతిథులకు సమగ్రంగా పరిచయం చేశారు. రామాయణ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు, ఒకే రాతితో చెక్కిన గర్భగుడిలోని సీతారామ లక్ష్మణుల విగ్రహాలు, ప్రతిరూపాలు, ప్రతీ స్తంభంపై సూక్ష్మంగా ఆవిష్కరించబడిన శిలా నైపుణ్యం, మధ్యయుగ తెలుగు శిల్ప సంప్రదాయ మహిమను ప్రతిబింబించే నిర్మాణ శైలి ఇవన్నీ ఒంటిమిట్ట రామాలయానికి మాత్రమే దక్కిన ప్రత్యేకతలు అని అర్చకులు వివరించారు.





వీరి రాకతో ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ పెరిగి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో చేరుకొని అతిథులను పలకరించారు. దేవస్థానం అధికారులు ఆలయ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై వారికి వివరాలు అందించారు. ఆలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామనే భరోసా ఇచ్చి, వారు తిరుగు ప్రయాణం అయ్యారు. ఒంటిమిట్ట రామాలయం ఆధ్యాత్మిక కాంతులతో, శిల్ప వైభవంతో మరలా ఒకసారి తన ప్రత్యేకతను చాటుకుంది. వీరి వెంట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ గీత, బొబ్బిలి రాయుడు, సాలాబాద్ బుజ్జి, బొడ్డే వెంకటరమణ, ఎంపీటీసీసుంకేసుల భాష తదితరులు ఉన్నారు



# ఘనంగా జరిగిన కార్డ్స్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలు







**జనసముద్రంన్యూస్, దుర్గి, డిసెంబర్ 12**

విద్య ద్వారానే దళితులు ,పేద వర్గాలు అభివృద్ధి చెందుతారని, మారుమూల ప్రాంతమైన దుర్గి పరిసర ప్రాంతాలలో బాలబాట ద్వారా విద్యాభివృద్ధికి కార్డ్స్ సంస్థ కృషి చేయటం అభినందనీయమని దుర్గి తహశీల్దార్ జి.కరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన దుర్గి లో కార్డ్స్ సంస్థ బాలబాట ఆర్గనైజర్ల సమావేశం ఉపాధి హామీ మీటింగ్ హాల్ నందు జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సమావేశానికి బాలబాట ఏరియా కోఆర్డినేటర్ (ఏ సి ఓ) కుక్కమూడి ప్రమీల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి ఎస్ఐ ఎల్..సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

దుర్గి ఎస్సై ఎల్.సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారని, విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

దుర్గి ఎంఈఓ బెంజిమెన్ మాట్లాడుతూ.. విద్య ఒక్కటే దళితులు,పేద వర్గాల అభివృద్ధికి మూలమని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

అందిస్తున్నామని,. కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా పేద వర్గాల విద్య చైతన్యానికి కృషి చేస్తుందని, డ్రాపౌట్స్ లేకుండా కృషి చేయాలని బాలబాట ఆర్గనైజర్ లను కోరారు.

కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ.. పేద వర్గాల అభివృద్ధి బాలబాటల ద్వారా గురుకుల పాఠశాలలో చదువుకోవడం కోసం కృషి చేయాలన్నారు.

దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ... కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా దళితులు మరియు పేద వర్గాల అభివృద్ధి కోసం, వారి యొక్క విద్య కోసం నిరంతరం పాటుపడటం హర్షనీయమని, వారు అందించిన సేవలను కొనియాడారు.

బాలబాటఆర్పిఓ పేరుపోగు ప్రసాద్ మాట్లాడుతూ.. కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కార్డ్స్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి, 27 మంది బాలబాట డిఓ లకు నూతన వస్త్రాలు అందజేశారు.



శీర్షిక రేపటి భావి భారత
పౌరులు

ఏ అమావాస్యలో పుట్టూరో
కానీ
అడుగు అడుగున అవమానలే

పలకా బలపం పట్టే మాచిట్టి
సేతులకు
అడుగు అడుగున కష్టాలే

కొందరికి కన్నవారు వుండి
కొందరికి ఎవరూ లేక
పనికి బానిస అయి
మసివారిన మోములో
మోదమంటే ఎరగనివారు

బడికి వెళ్లాల్సిన వయస్సులో
భుజాన సంచి వేసుకుని
కాగితాలు ఏరుకుంటున్నారు

తల్లిదండ్రులతో హెూటల్లో
సంతోషంగా విందు ఆరగించు వయస్సులో
కప్పు సాసర్లు కడుగుతున్నారు
చీవాట్లు చీదరింపులు
దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములు
తిని పడేసిన ఎంగిలి మెతుకులు
వారి విందు బోజనాలు

ఈ పాపం కన్నవారిది
ఈ శాపం మన అందరిది

రాయిని చులకన చేస్తే
తట్టు తాకి కింద పడుతాము

రాయిని సరిఅయిన మార్గంలో
పెడితే
గొప్ప శిల్పంగా మారుతుంది

బాలకార్మికులను చులకన చేస్తే
గ్యాంగ్లీడర్ అవుతారు

బాలకార్మికులను అక్కునచేర్చుకుంటే
దేశానికే దిక్సూచి అవుతారు

బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం
బంగరు భవితకు బాటలు వేద్దాం

బాలలకు మంచిరోజులు రావాలని కోరుకుంటూ
రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణా రాష్ట్రం

# హస్త కళల నైపుణ్య శిల్ప కళాకారులకుహ్యాట్సఫ్ .పల్నాడు జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12.**

దుర్గి హస్త కళల నైపుణ్య శిల్ప కళాకారులకు పల్నా డు జిల్లా కలెక్టర్ కృతిక శు క్లాహ్యాట్సఫ్ చెప్పాలిఅన్నా రు. ఎందుకంటే మీరు చేసే చేతిపనిచాలాకష్టమైనదన్నారు శుక్రవారం మాచర్ల నియోజకవ ర్గం,దుర్గి మం డలం లోని నాగార్జున శిల్ప కళాశాల లోహస్త కళా కా రులకు స్మా ల్ స్కిల్స్ తో రెండు నెలలు శిక్షణ ఇచ్చు టకు ఏర్పాటు చేసిన నేష న ల్ హ్యాండీ క్రా ఫ్ట్ డెవల ప్ మెంట్ ప్రోగ్రా మ్ లో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభంచేశారు. శిల్ప కళ లకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన దుర్గి లోని నాగార్జున శిల్ప కళాశాల లో హస్త కళా కారులు చె క్కిన శిల్పకళారూపాలను తిలకించి మంత్రముగ్దుల య్యారు. 35సంవత్సరాలు గా ఈ కళాశాల అభివృద్ధికి కృషి చేసిన నాగార్జున శిల్ప కళాశాలవ్యవస్థాప కులు చెన్నుపాటి సీతా రామయ్య కు శాలువాకప్పి అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఏపీ ప్రభుత్వానికి చెం దిన ప్రధా న సంస్థ అయిన ఆంధ్రప్రదే శ్ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్ మెంట్ కార్పొరేష న్ లిమిటె డ్ రాష్ట్రం లోని హస్తకళారంగఅభివృద్ధి,కళాకారులసంక్షేమం,హస్తకళలవిక్రయాలనుప్రోత్సహిస్తూపనిచేస్తుందన్నారు..అందులో భాగం గా నే ఎన్.హెచ్.డి.పి పథ కం క్రింద30మందికళాకారులకు రెండు నెల లు డిజై న్, అండ్ టెక్నాల జీ డెవ ల ప్ మెంట్ వర్క్ షాప్ ను





గ్రాం ట్ఇన్ఎయిడ్ మంజూరు అయ్యిందన్నారు. శిల్ప కళాకారులకు సమస్య లుఉంటే నా దృష్టికి తెండి అన్నారు. కళాశాల నిర్వా హకులు చెన్ను పాటిశ్రీనివాసాచారి శిల్ప కళాకారు లకు ఇండ్ల స్థలాలు లేవని హెల్త్ చెక్ అఫ్, కంటి పరీ క్షలు నిర్వహించి కళ్ల జో ళ్ళుఅందించాలని,కమ్యూనిటీ హాల్ మంజూరుచే యాలని కోరారు.

టెక్నికల్ డిజైన్నర్ సమీర్ రంజన్ మాట్లాడు తూ ఇది స్టోన్ కార్వింగ్ కళపై 12-12-2025నుండి 11- 2-2026వరకుశిక్షణ నాగా ర్జున స్టోన్ కార్వింగ్ వర్క ర్స్ కో ఆపరేటివ్ ఇండ్ర స్ట్రి యల్ సొసైటీ లిమిటెడ్. దుర్గిలో నిర్వహించబడు తుందన్నారు.

డిజైనర్లుఆధునిక డిజైన్ భావనలను, మెరుగైన సాంకేతికతలతో అధునాతన చెక్కుదల పద్ధతులతోనేర్చుకుంటారన్నారు. ఇది సాంస్కృతిక పరిరక్ష ణ తోపాటు స్థిరమైన జీవ నోపాధి పెరుగుదలకు దో హదం చేస్తుందన్నారు.

లేపాక్షికో ఆర్డినేటర్ చంద్ర శేఖర్ మాట్లాడు తూరాష్ట్ర వ్యాప్తంగా19లేపాక్షిఎంపోరియంలద్వారాశాశ్వతమార్కెటింగ్అందిస్తుందన్నారుహస్త కళా రంగాన్ని అభివృద్ధి పథం లోకి నడిపిస్తున్న సి యం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్య క్రమంలోఆర్ డి ఓ మురళీ కృష్ణ.తహసీల్దార్ కరుణ కుమార్, ఎంపిడిఓ సుగుణ, డా. దిలీప్,డిప్యూటీ ఎంపి డిఓ రాజు లేపాక్షి సిబ్బంది పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram